జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :04 సంచిక :58 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 07 నవంబర్ 2025






## తెలంగాణ కల్చర్ పుణ్యం కెటిఆర్‌దే: తుమ్మల



## ఎపిలో మెడికల్ విద్య ప్రైవేటీకరణ

12న పెద్ద ఎత్తున ఆందోళనలు,ర్యాలీలు చేపడతాం

చంద్రబాబు ప్రభుత్వ తీరుపై మండిపడ్డ జగన్




## సాంకేతికత ద్వారా
# ప్రజలకు సుపరిపాలన

- సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా సమర్థంగా సేవలు
- డిజి లాకర్ ద్వారా వైద్య తదితర సేవల వివరాలు
- డేటా లేక్‌లో అన్ని విభాగాల డేటా వివరాలు పొందుపర్చాలి
- శాఖలవారీగా లక్ష్యాలు, సాధించిన అభివృద్ధిపై దృష్టి
- డేటా-డ్రివెన్ గవర్నెన్స్ - పాలనలో టెక్నాలజీ పై సిఎం చంద్రబాబు సమీక్ష

అమరావతి: సాంకేతికత ద్వారా ప్రజలకు సుపరిపాలన అందించాలని, గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చి సమర్థంగా వాడాలని సిఎం చంద్రబాబు అన్నారు. రియల్‌టైమ్ గవర్నెన్స్‌లో పౌరుల డేటా పొందుపరిచామని, 42 విభాగాల్లో డేటా మొత్తం అందుబాటులోకి తెచ్చామని సిఎం చంద్రబాబు అన్నారు. డిజిలాకర్‌లో విద్యార్థుల అన్ని ధ్రువపత్రాలు, ప్రజల హెల్త్ రికార్డులు ఉండాల్సిందేనని అన్నారు. వైద్యుడి వద్దకు వెళితే డిజిలాకర్‌లో హెల్త్ రికార్డులు లభించాలి. వీలైనంత త్వరగా దస్త్రాలు పూర్తి చేస్తే ప్రభావవంతంగా ఉంటుంది. డేటా లేక్‌లో అన్ని విభాగాల డేటా తెలుసుకోవచ్చు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా టెక్నాలజీని వినియోగించాలి. రూల్ ప్రకారం లేకపోవడం వల్ల 60-70 శాతం పనులు లిటిగేషన్లలోఉంటున్నాయి. ఏఐని వాడితో జీవోల ద్వారా లిటిగేషన్లు రాకుండా నివారించవచ్చున్నారు. శాఖలవారీగా లక్ష్యాలు, సాధించిన అభివృద్ధిపై దృష్టి పెట్టాలని మంత్రులు, ఉన్నాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. సచివాలయం లో డేటా-డ్రివెన్ గవర్నెన్స్ - పాలనలో టెక్నాలజీ - ఆర్టీజీఎస్‌తో సమన్వయంపై మంత్రులు, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శాఖల వారీగా ఎవరు, ఎన్ని దస్త్రాలు ఎన్ని రోజుల్లో క్లియర్ చేస్తున్నారో తెలపాలన్నారు. ఇటీవల తుపానులో సాంకేతికతతో ప్రాణ, ఆస్తి నష్టం తగ్గించగలిగాం. డేటా ఆధారిత పాలన అత్యంత కీలకమైన అంశంగా మారింది. దీర్ఘ, మధ్య, స్వల్పకాలిక లక్ష్యాల మేరకు ప్రణాళికలు రూపొందించాలి. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలు రూపొందించాం. 2017 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాల మేరకు అందరూ పనిచేయాలి. టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి విజన్ ఎ÷-లాన్‌ను అమలు చేస్తాం. ప్రతి నియోజకవర్గానికీ ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్ పనిచేస్తుందని సీఎం చంద్రబాబు చెప్పారు. దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలని అన్నారు. అదే కూటమి ప్రభుత్వ

మిగతా 2లో

## ఓట్చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ



సేకరించిన సంతకాల దస్త్రాలను ఢిల్లీకి రవాణా

జెండా ఊపి ప్రారంభించిన పిసిసి చీఫ్ షర్మిల



## పత్తి రైతులను వెంటనే ఆదుకోండి

కొనుగోళ్లలో ప్రత్యేక దృష్టి పెట్టాలి

కేంద్రమంత్రికి లేఖ రాసిన అచ్చన్నాయుడు



## ఈగిల్ వ్యవస్థతో గంజాయి రహిత ఎపి

దాడులతో మారుతున్న పరిస్థితులు

డ్రగ్స్, గంజాయిలకు వ్యతిరేకంగా ప్రచారం

పట్టుబడ్డ గంజాయి స్మగ్లర్ జగన్ అనుచరుడు

వివరాలు వెల్లడించిన హోంమంత్రి అనిత



## బిఆర్ఎస్ దుష్ప్రచారాలను గట్టిగా
# తిప్పికొట్టాలి

- జూబ్లీహిల్స్‌లో గెలుపే లక్ష్యంగా సాగాలి
- చిన్న ఏమరుపాటు కూడా పనికి రాదు
- ఈ మూడు రోజులు అత్యంత జాగ్రత్తగా ఉండాలి
- ప్రతి ఓటరును కలిసి మన వాయిస్ వినిపించాలి
- మంత్రులు, పార్టీ నేతలకు సిఎం దిశానిర్దేశం

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలువబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి మంత్రులకు సూచించారు. మంత్రులు, పార్టీ నాయకులు అందరూ మూడు రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బీఆర్ఎస్ చేస్తున్న ఫేక్ ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సూచించారు.

హైదరాబాద్:జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విషయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా లేకుండా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి నాయకులకు సూచించారు. ఇక్కడ ఖచ్చితంగా గెలవబోతున్నామని, అందువల్ల మెర్జి కోసం కృషి చేయాలన్నారు. అలాగే ఓటింగ్ శాతం పెరిగేలా ప్రతి ఒక్కరూ బూత్‌కు వచ్చి ఓటేసేలా చూసుకోవాలన్నారు. జూబ్లీహిల్స్‌లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, అందుబాటులో ఉన్న మంత్రులు పాల్గొన్నారు. ఇప్పటికే మంత్రులు, సీనియర్ నాయకులు, ఎమ్మెల్యేలు గడప గడపకూ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా గత నెల 31, ఈ నెల 1, 4, 5 తేదీల్లో నియోజక వర్గంలోని పలు డివిజన్లలో రోడ్ షోలు నిర్వహించడంతోపాటు కార్నర్ సమావేశాలు నిర్వహించారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతుండడంతో.. క్షేత్ర స్థాయి పరిస్థితులు, సర్వే నివేదికలు, పార్టీ నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాలు, ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలు, వ్యూహ, ప్రతి వ్యూహాలు తదితర అంశాలపై సమీక్ష చేసినట్లు తెలుస్తోంది. మొత్తం మంత్రులందరికి బాధ్యతలు అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డి....ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని దిశానిర్దేశంచేసినట్లు తెలుస్తోంది.



## జూబ్లీహిల్స్ అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం

ఇందులో గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాత్రా ఉంది

ప్రచారంలో గత హామీలపై స్పష్టత ఇవ్వని కాంగ్రెస్

సన్నబియ్యంలో మెజార్టీ వాటా కేంద్రానిదే

ముస్లింలు కాంగ్రెస్‌కు ఇజ్జత్ అయితే..మరి హిందువులో

మీట్‌ద ప్రెస్ కార్యక్రమంలో కిషన్ రెడ్డి



## బీహార్ తొలివిడతలో 60.13-శాతం పోలింగ్

ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

డిప్యూటి సిఎం సిన్హా కారుపై దాడి



## నేటి కేబినేట్ భేటీ వాయిదా

తిరిగటి 12న జరపాలని నిర్ణయం

హైదరాబాద్: నేడు జరగాల్సిన తెలంగాణ కేబినెట్ సమావేశం వాయిదా పడింది. ఈ నెల 12వ తేదీన తిరిగి మధ్యాహ్నం 3 గంటలకు కేబినెట్ సమావేశం జరగనుంది. సీఎం రేవంత్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మంత్రులు, ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. హైకోర్టు తీర్పు కారణంగా వాయిదా పడిన స్థానిక ఎన్నికలపై చివరిసారిగా జరిగిన కేబినెట్‌లోనూ క్లారిటీ రాలేదు. నవంబర్ 7న జరిగే మంత్రివర్గ సమావేశంలో తుది నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. కానీ శుక్రవారం జరగాల్సిన కేబినెట్ సమావేశాన్ని ఈ నెల 12వ తేదీకి ప్రభుత్వం వాయిదా వేసింది. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు అమల్లో ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేస్తున్నట్టు గత కేబినెట్ సమావేశం సందర్భంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018లోని సెక్షన్ 21(3)ని తొలగించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించారు.

## ఎపిలో మెడికల్ విద్య ప్రైవేటీకరణ

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ విద్యారంగంపై సీఎం చంద్రబాబు తీసుకుంటున్న నిర్ణయాలను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు చేతుల్లోకి ఇవ్వడం దరిద్రపు పని అని ఆయన వ్యాఖ్యానించారు. జగన్ మాట్లాడుతూ.. మూడేళ్లలో మేము 17 మెడికల్ కాలేజీలు ప్రారంభించాం. ప్రతి జిల్లాలో గవర్నమెంట్ కాలేజీలు ఏర్పరిచాం. కానీ చంద్రబాబు ఒక్క మెడికల్ కాలేజీ కూడా తీసుకురాలేదు. ఇప్పుడు వాటిని ప్రైవేట్ వారికి అప్పగించాలనే ప్రయత్నం చేస్తున్నారు. సంవత్సరానికి వెయ్యి కోట్లు ఖర్చు చేసి అయినా ప్రజల ఆరోగ్య భవిష్యత్తును కాపాడాలని అన్నారు. చంద్రబాబు మంచి చేయకపోగా, చెడు చేస్తున్నారని విమర్శించిన ఆయన, విద్యార్థులు దీనిపై ప్రశ్నించాల్సిన బాధ్యత ఉందన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 12న ర్యాలీలు నిర్వహిస్తాం. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై డిసెంబర్‌లో ఆందోళనలు చేపడతాం. అంతవరకు చంద్రబాబుకు సమయం ఇస్తున్నామని జగన్ చెప్పారు. అంతేకాకుండా.. 'మా వైసీపీ ప్రభుత్వం పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేసింది. విద్యా దీవెన కింద రూ.12,609 కోట్లు ఇచ్చాం. వసతి దీవెన కింద ప్రతి విద్యార్థికి రూ.20 వేల చొప్పున అందించాం. పేద కుటుంబాలు అప్పుల పాలు కాకుండా చూశాం అని గుర్తుచేశారు. పేదలకు చదువు భారం కాకూడదు. కానీ ఈ ప్రభుత్వం అన్నింటినీ ధ్వంసం చేస్తోంది. పిల్లలు చదవకూడదనే ఉద్దేశంతో చంద్రబాబు పనిచేస్తున్నారు. రూ.4,200 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, రూ.2,200 కోట్ల వసతి దీవెన పెండింగ్‌లో ఉంచారు. మా హయాంలో ప్రభుత్వ రంగంలోనే 6.3 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం. గ్రామ, వార్డు సచివాలయాల్లో 1.2 లక్షల మందికి ఉపాధి కల్పించాం, అని మాజీ సీఎం వైఎస్ జగన్ అన్నారు.

## పత్తి రైతులను వెంటనే ఆదుకోండి

అమరావతి:రాష్ట్రంలో పత్తి రైతుల సమస్యలపై కేంద్ర టెక్స్‌టైల్స్ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు మంత్రి అచ్చెన్నాయుడు లేఖ రాశారు. మొంథా తుఫాను ప్రభావంతో పత్తి పంట తీవ్రంగా దెబ్బతిందని, రైతులు కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరలకు పత్తి అమ్ముకోవాల్సి వస్తోందని లేఖలో వెల్లడించారు. రాష్ట్రంలో 2025-26 ఖరీఫ్ సీజన్‌లో 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగు, 8 లక్ష మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సీఎం ఏపీపీ, ఆధార్ ఆధారిత ఇ-పంట వ్యవస్థ ద్వారా పత్తి కొనుగోళ్లు డిజిటల్ విధానంలో నిర్వహిస్తోందని తెలిపారు. కేంద్రం ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్‌ను రాష్ట్ర అనుసంధానం చేసిన తర్వాత సాంకేతిక సమస్యలు తలెత్తి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని లేఖలో వివరించారు. రైతుల వివరాలు రియల్ టైమ్‌లో సమన్వయం అయ్యేలా చేయాలని కోరారు. రైతులు సమీప జిల్లాలోని జిన్నింగ్ మిల్లులలో పత్తి విక్రయించుకునేలా మ్యాపింగ్ చేయాలని అన్నారు. రైతులు దూరప్రాంతాలకు వెళ్లకుండా ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 జిన్నింగ్ మిల్లులను ఒకేసారి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని వినతి చేశారు. గుంటూరులో ప్రత్యేక సాంకేతిక సిబ్బందిని నియమించాలని కోరారు. వర్షానికి తడిసిన లేదా రంగు మారిన పత్తిని తగిన ధరకు కొనుగోలు చేయాలన్నారు. సహజ విపత్తుతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో కేంద్రం తక్షణ సహకారం అందించాలని మంత్రి అచ్చెన్నాయుడు లేఖలో విజ్ఞప్తి చేశారు.

## ఓట్చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ

విజయవాడ: బీజేపీ దొంగ ఓట్లకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ఇప్పటికే సంతకాల సేకరణ చేపట్టింది. ప్రజల నుంచి సేకరించిన సంతకాలను హస్తం నేతలు ట్రక్కులో ఢిల్లీకి పంపించారు. గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం వద్ద ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ట్రక్కును జెండా ఊపి ప్రారంభించారు. ఓట్ చోర్... గద్దీ చోర్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. దొంగ ఓట్లకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా సంతకాల సేకరణ మొదలు పెట్టామని.. అన్ని రాష్ట్రాల సంతకాలను రామ్ లీలా మైదానానికి తెస్తామన్నారు. అక్కడ నుంచి రాష్ట్రపతికి అందజేయనున్నట్లు వైఎస్ షర్మిలా రెడ్డి పేర్కొన్నారు.రాహుల్ గాంధీ బుధవారం హైడ్రోజన్ బాంబ్ పేల్చారని.. దొంగ ఓట్లపై ఒక్కొక్కటిగా రాహుల్ గాంధీ బయటకు తీస్తున్నారని తెలిపారు. హర్యానాలో రెండు కోట్ల ఓట్లు ఉంటే.. 25 లక్షల దొంగ ఓట్లు ఉన్నాయని.. ఎనిమిది మందికి ఒక దొంగ ఓటు చేర్చారని అన్నారు. లక్షా 18 వేల ఓట్ల తేడాతో బీజేపీ అధికారంలోకి వచ్చిందని షర్మిల అన్నారు. అయితే 25 లక్షల దొంగ ఓట్లు చేర్చారు కాబట్టే బీజేపీ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. అంటే దొంగ ఓట్లు లేకుంటే బీజేపీకి అధికారంలేదన్నారు. హర్యానాలో కాంగ్రెస్‌కే ప్రజలు పట్టం కట్టారని తేలిందని షర్మిల తెలిపారు. సర్వేలు కూడా కాంగ్రెస్‌కు అనుకూలంగా ఇచ్చాయని గుర్తుచేశారు. అయినా బీజేపీ ఎలా గెలిచిందో ఇప్పుడు రాహుల్ గాంధి బయట పెట్టారన్నారు. ఎన్నికల సంఘం కూడా బీజేపీకి ఆర్ఎస్ఎస్‌గా పని చేస్తోందని ఆరోపించారు. బీజేపీ అన్ని వ్యవస్థలను ఇప్పటికే భ్రష్టు పట్టించిందని విమర్శించారు. ఇప్పుడు ఎన్నికల సంఘాన్ని కూడా భ్రష్టు పట్టేలా చేసిందని మండిపడ్డారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను నాశనం చేశారని విరుచుకుపడ్డారు. రాహుల్ గాంధీ రాజ్యాంగం కాపాడటానికి పోరాటం చేశారన్నారు. దేశ వ్యాప్తంగా ఆయన పోరాటం చేస్తున్నారని అన్నారు. ఓటర్ల జాబితా డిజిటర్ రూపంలో ఇవ్వాలని కోరినా స్పందన లేదన్నారు. కాంగ్రెస్‌కు బలం ఉన్న ప్రాంతాల్లో దొంగ ఓట్లు ఎక్కించారని ఆరోపించారు. ఇలా అనేక రాష్ట్రాల్లో దొంగ ఓట్లతో బీజేపీ అధికారంలోకి వచ్చిందని వ్యాఖ్యలు చేశారు.

## ఈగిల్ వ్యవస్థతో గంజాయి రహిత ఎపి

అమరావతి:ఈగల్ వ్యవస్థను స్థాపించాక ఏడాదిన్నరలో రాష్ట్రాన్ని జీరో గంజాయిగా మార్చామని హోంమంత్రి అనిత తెలిపారు. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నామని అన్నారు. మంగళగిరిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. 'డ్రగ్స్ వద్దు బ్రో' అనే నినాదాన్ని స్కూల్ స్థాయిలోకి తీసుకెళ్తున్నట్లు చెప్పారు. గతంలో గంజాయికి బానిసగా మారిన పిల్లలను చూసి తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారన్నారు. యువత భవిష్యత్తుకు భరోసా కల్పించాలనే ఈగల్ వ్యవస్థను తీసుకొచ్చినట్లు వివరించారు. డ్రగ్స్ వల్ల వచ్చే అనర్థాలు, కేసుల్లో ఇరుక్కుంటే వచ్చే నష్టాలేంటో అవగాహన కల్పిస్తున్నాం. యువత భవిష్యత్తుపై మాట్లాడే హక్కు జగన్‌కు లేదు. డ్రగ్స్ దందా చేసిన వాళ్లకు ఆయన ఒత్తాసు పలుకుతున్నారా?

మాదకద్రవ కేసులో అడ్డంగా దొరికిన కొండారెడ్డి నేతృత్వంలో జగన్ శిక్షణ కార్యక్రమాలా? అతడిని పార్టీ నుంచి సస్పెండ్ చేయకుండా విద్యార్థులతో సమావేశాలా అని ప్రశ్నించారు. 2019-24 మధ్య దేశంలో గంజాయి ఎక్కడ దొరికినా దాని మూలాలు ఏపీలో ఉన్నాయని చెప్పుకొనే పరిస్థితి. అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్‌గా ఉన్న రాష్ట్రాన్ని గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత జగన్‌దని మండిపడ్డారు. స్కూల్ పిల్లల బ్యాగ్‌ల్లోకి కూడా దాన్ని చేర్చిన ఘనత ఆయనది. డ్రగ్స్, గంజాయిపై వైకాపా హయాంలో ఒక్క సమీక్ష అయినా చేశారా? కానీ సీఎం చంద్రబాబు దీని నిర్మూలనకు ఆరుగురు మంత్రులతో ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేశారు

# సాంకేతికత ద్వారా ప్రజలకు సుపరిపాలన

లక్ష్యమని.. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలను రూపొందించామని వెల్లడించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నదే లక్ష్యం కావాలని సూచించారు. గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చుకుని సమర్ధంగా ఆ విభాగాన్ని వినియోగించుకుందామని అధికారులకు తెలిపారు. అంతా కలిసి కట్టుగా పనిచేసి ఇటీవల వచ్చిన తుఫానును టెక్నాలజీ వినియోగంతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని బాగా తగ్గించగలిగామని సీఎం అన్నారు. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగామన్నారు. డేటా ఆధారిత పాలన అనేది ఇప్పుడు అత్యంత కీలకమైన అంశంగా మారిందని చెప్పుకొచ్చారు. క్వాంటం కంప్యూటర్‌ను వచ్చే జనవరి నుంచే అమరావతిలో ప్రారంభించబోతున్నామని తెలిపారు. సీఎఫ్ఎంఎస్ వ్యవస్థ ద్వారా సమర్ధంగా వనరుల్ని వినియోగించగలుగుతున్నామని అన్నారు. గత ప్రభుత్వ చేసిన విధ్వంసాన్ని చక్కదిద్దుతూ ఉన్న సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని సీఎం తెలిపారు. 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని కోరుతున్నామని అన్నారు. నెలవారీ, త్రైమాసిక లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఫలితాలను సాధించాలని సూచించారు. నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగానే ప్రభుత్వం పౌరసేవలు అందించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ప్రతీ నియోజకవర్గానికి ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి విజన్ ఎ÷-లాన్ అమలు చేస్తామన్నారు. ఆర్టీజీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి ఆయా శాఖలకు అప్పగిస్తున్నామని.. దానికి అనుగుణంగానే
నిర్ణయాలు వేగంగా తీసుకోవాల్సి ఉంటుందని



ముఖ్యమంత్రి వెల్లడించారు.
ప్రస్తుతం రియల్ టైమ్ గవర్నెన్స్ కాలం నడుస్తోందని.. సిటిజెన్ డేటా అంతా క్రోడీకరించామని సీఎం తెలిపారు. అంగన్‌వాడీల స్థాయి నుంచే విద్యార్థుల డేటా అనుసంధానం కావాలని అధికారులకు సూచించారు. అవేర్ ద్వారా విస్తృతమైన డేటాను సమన్వయం చేసుకుని వేగంగా నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. డేటా లేక్ ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారం ఒక్క చోటే క్రోడీకరించి నిర్ణయాలు తీసుకునే వెసులుబాటు కల్పిస్తున్నామని వెల్లడించారు. ఈ డేటా ద్వారా రియల్ టైమ్‌లోనే అనలటిక్స్ చేసి వాటి ద్వారా తక్షణ నిర్ణయాలు తీసుకునేందుకు ఆస్కారం ఉందని చెప్పుకొచ్చారు. ప్రిడిక్టివ్ అనలటిక్స్‌కు కూడా టెక్నాలజీ ద్వారా సాధ్యం అవుతోందన్నారు. ప్రజల సంక్షేమం కోసం, పాలన కోసం భారీస్థాయిలో బ్జడెట్ వ్యయం చేస్తున్నామని.. నిధులు వ్యయం సమర్ధంగా జరగాలని సూచనలు చేశారు. ప్రస్తుతం ఇ(-÷ల్స్ కూడా అందరికీ అందుబాటులో ఉన్నాయని.. ఎంత వేగంగా నిర్ణయం తీసుకుంటున్నారన్నదే ప్రశ్న అని అన్నారు. గతంలో ఒక్క చదువుకే కులం, స్థానికత, ఆదాయం ఇలా వేర్వేరు ధృవపత్రాలు 10 రోజులు ఆఫీసుల చుట్టూ తిరిగి తీసుకోవాల్సి వచ్చేదని గుర్తుచేశారు. ఈ పరిస్థితి అంతా మారిపోవాలని... కేంద్రం తీసుకొచ్చిన డీజీ లాకర్‌ను సమర్ధంగా వినియోగించాలని ఆదేశించారు. అందరూ అన్ని శాఖలలోని సమాచారాన్ని తెలుసుకుని దానిని గుర్తించి పనిచేయాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు. ఇటీవల జరిగిన బస్సు ప్రమాదాల వల్ల చాలా ప్రాణాలు పోయాయని అన్నారు. శ్రీకాకుళంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాటి
ప్రమాదం జరిగిందని.. ఒక సంఘటన తర్వాత ఆయా తప్పులు దిద్దుకోవాల్సి ఉందని అభిప్రాయపడ్డారు
. ఎస్ఓపీ ఉన్నా దానిని ఎందుకు పాటించలేక పోతున్నాని ప్రశ్నించారు. పీపుల్స్ పాజిటివ్ పర్సెప్షన్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. గత పాలకుల హయాంలో ఎక్సైజ్‌లో తీవ్రమైన అవకతవకలు జరిగాయని విమర్శించారు. వాటన్నింటినీ సరిచేస్తుంటే మళ్లీ ప్రభుత్వంపైనే బ్లేమ్ గేమ్ వేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నా యన్నారు. పారదర్శకత పాటించటంతో పాటు దానిని ప్రజలకు కూడా సరిగ్గా చెప్పుకోవాలని తెలిపారు. పోలీసు విభాగానికి సంబంధించిన వివరాలు కూడా డేటా లేక్‌కు అనుసంధానం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈ సమీక్షలో మంత్రులు, కార్యదర్శులు, హెచ్‌ఓడీలు పాల్గొనగా... జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

# తెలంగాణ కల్చర్ పుణ్యం కెటిఆర్‌దే: తుమ్మల



హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి పెట్టే ఇబ్బందుల కారణంగానే పారిశ్రామిక వేత్తలు తెలంగాణ వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు తెలంగాణలో డ్రగ్, గన్ కల్చర్ తెచ్చిందే కేటీఆర్ అని ఆరోపించారు. పారిశ్రామిక వేత్తలు తెలంగాణ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారని కేటీఆర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. గురువారం (నవంబర్ 6) జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొన్న మంత్రి తుమ్మల మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో ఓట్ల కోసం ఇచ్చిన వాగ్దానాలు, లక్షలాది కోట్ల బాకీల సంగతి ఏంటని ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత ఇబ్బంది కరంగా ఉన్నప్పటికీ గడిచిన 20 నెలలుగా సీఎం రేవంత్ రెడ్డి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ గురించి మాట్లాడే అర్హత కేటీఆర్‌కు లేదన్న తుమ్మల.. పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు రోజుకొకరు తెలంగాణకు వస్తున్నట్లు చెప్పారు.

# బీహార్ తొలివిడతలో 60.13శాతం పోలింగ్

పాట్నా:దేశమంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన బీహార్ ఎన్నికల్లో తొలి విడత పోలింగ్ పూర్తయింది. సాయంత్రం 5 గంటల సమయం వరకు 60.13 శాతం పోలింగ్ నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. బీహార్ రాష్ట్రంలోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు గానూ ఈ రోజు తొలిదశ పోలింగ్‌లో భాగంగా 121 స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. మిగిలిన అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 11వ తేదీన ఎన్నికలు జరుగుతాయి. నవంబర్ 14వ తేదీన కౌంటింగ్ ఉంటుంది. మొత్తం 121 నియోజకవర్గాల్లో పోలింగ్ దాదాపు ప్రశాంతంగానే జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలో మాత్రం కాస్త ఆందోళన నెలకొంది. బీహార్ డిప్యూటీ సీఎం, లఖిసరాయ్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విజయ్ కుమార్ సిన్హా కారుపై దాడి జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను విజయ్ కుమార్ సందర్శిస్తున్న సమయంలో ఆయన కారును కొందరు వ్యక్తులు అడ్డుకునే యత్నం చేశారు . విజయ్ కుమార్ వాహనంపై చెప్పులు, పేడ విసరడంతో పాటు, ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనం ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు.బీహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశ పోలింగ్ హింసాత్మకంగా మారింది. గురువారం ఉదయం 7 గంటలకు తొలి దశ పోలింగ్ ప్రారంభమైంది. పోలింగ్ సమయంలో బీహార్ డిప్యూటీ సీఎం, లఖిసరాయ్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విజయ్ కుమార్ సిన్హా కారుపై దాడి జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలో ఈ ఘటన చోటుచేసుకుంది. తన కాన్వాయ్‌పై ఆర్జేడీ కార్యకర్తలు దాడి చేశారని, ఆ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మళ్లీ ఆటవిక పాలన తప్పదని విజయ్ కుమార్ సిన్హా హెచ్చరించారు. లఖిసరాయ్ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను విజయ్ కుమార్ సందర్శిస్తున్న సమయంలో ఆయన కారును కొందరు వ్యక్తులు అడ్డుకునే యత్నం చేశారు. విజయ్ కుమార్
వాహనంపై చెప్పులు, పేడ విసరడంతో పాటు, ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనం ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు. ఇందుకు సంబంధించి వీడియో వైరల్‌గా మారింది. తన నియోజకవర్గంలో ఓ పోలింగ్ బూత్‌ను స్వాధీనం చేసుకునేందుకు ఆర్జేడీ కార్యకర్తలు ప్రయత్నించారని, దీనిపై ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక యంత్రాంగం చర్యలు తీసుకోలేదని విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం పోలీసులు, భద్రతా సిబ్బంది వెంటనే స్పందించి జనసమూహాన్ని వెనక్కి నెట్టి, విజయ్ కుమార్ సిన్హా కాన్వాయ్‌ను సురక్షితంగా అక్కడి నుంచి పంపించారు. ఈ ఘటనపై ఎలక్షన్ కమిషన్ స్పందించింది. ఈ ఘటనపై వెంటనే చర్యలు తీసుకోవాలని బీహార్ రాష్ట్ర డీజీపీని భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఆదేశించినట్టు ఈసీ తెలిపింది.

# జూబ్లీహిల్స్ అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం

హైదరాబాద్: గ్రామస్థాయిలో ఉండే అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. ఉప ఎన్నిక అంశంలో ఇంకా సర్వేలలో స్పష్టత లేదని చెప్పారు. సోమాజీగూడలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో భారత రాష్ట్రసమితికి మూడో స్థానం వచ్చిందన్న ఆయన.. ఓటర్లలో ఏ పార్టీకి ఓటు వేయాలో ఇంకా స్పష్టత లేదని చెప్పారు. కాంగ్రెస్ నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారం లో 6 గ్యారంటీలను గానీ, 400 పైచిలుకు హామీల గురించి గానీ ఎక్కడా ప్రస్తావించడం లేదని, వ్యక్తిగత విమర్శలు చేయడంపైనే దృష్టి పెడుతోందని దుయ్యబట్టారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అనేక సమస్యలున్నాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామస్థాయిలో ఉండే అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్‌లో లేదని ఆయన వ్యాఖ్యానించారు. ఏ పార్టీకి ఓటు వేయాలనే దానిపై ఓటర్లు ఇంకా నిర్ణయానికి రాలేదని.. అందుకే సర్వేల్లో కూడా స్పష్టత లేదని కిషన్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ వెనుకబాటుకు గతంలో పాలించిన బిఆర్ఎస్ కూడా బాధ్యత వహించాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చలేదని, గ్యారెంటీలపై కాంగ్రెస్ స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యంలో మెజార్టీ వాటా కేంద్రానిదేనని కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. దీనికి సంబంధించి ఒక పోస్ట్ ను కూడా కిషన్ రెడ్డి తన సోషల్ మీడియా అకౌంట్లో పెట్టారు. 'ముస్లింలు కాంగ్రెస్ పార్టీకి 'ఇజ్జత్' అంటావు, మరి హిందువులు ఇజ్జత్ కాదా మిస్టర్ రేవంత్ రెడ్డి? మీ కాంగ్రెస్ ప్రభుత్వంలో హిందువులకు గౌరవం లేదా? ఎర్రగడ్డలో ఖబరస్థాన్ కోసం స్థలం ఇచ్చేందుకు మనసొచ్చింది కానీ, బంజారాహిల్స్‌లో పెద్దమ్మ తల్లి గుడికి 50 గజాలు స్థలం ఇవ్వడం ఎందుకు కుదరలేదు. హిందువులపై దాడులు జరుగుతున్నా పట్టించుకోవు. ఎన్నాళ్లు మజ్లిస్‌ను భుజాన ఎక్కించుకోని తిరుగుతావో తిరుగు. ప్రజలే నీకు గట్టి బుద్ధి చెబుతారని అంటూ కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఓటు వేయక పోతే సన్న బియ్యం, ఫ్రీ బస్



ఆగిపోతుంది అని సీఎం అన్నారు.. సన్నబియ్యం లో కేంద్ర ప్రభుత్వానిదే సింహభాగం.. ఏ విధంగా సీఎం ఆపుతారో చెప్పాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. సకల సమస్యలకు పరిష్కారం ఫ్రీ బస్సు అనే విధంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు వచ్చిన నిధులను, వచ్చిన సంస్థల వివరాలు కిషన్‌రెడ్డి వివరించారు. వచ్చే ఏడాది మొదటి త్రైమాసికంలో బీబీనగర్ ఎయిమ్స్ భవనాలు ప్రధానమంత్రి చేతుల మీదుగా ప్రారంభమవుతాయని వెల్లడించారు. 2 వందల బస్తీ దవాఖానలు కేంద్రం సహకారంతో నడుస్తున్నాయి. కేసీఆర్ పేరు మార్చారని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి 101 అభివృద్ధి కార్యక్రమాలు హైద్రాబాద్ పరిధిలో జరుగుతున్నాయన్నారు. రేవంత్ రెడ్డి స్థాయికు దిగజారి నేను అడ్డుకుంటున్నాను అని మాట్లాడుతున్నారు. మెట్రో గురుంచి కూడా మాట్లాడుతున్నారు.. ఎల్ అండ్ టి మేము చేయలేము అంటుంది? ఆ సంస్థతో ఒప్పందం కుదుర్చుకోవాలి? కొత్త డిపిఆర్ కేంద్రానికి ఇవ్వాల్సి ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. 'తెలంగాణ బిడ్డగా నా నియోజక వర్గం అభివృద్ధి కోరుకుంటా.. బాధ్యత రహితంగా మాట్లాడుతున్నారు రేవంత్ రెడ్డి.. తెలంగాణ కోసం మా కేంద్ర నాయకత్వాన్ని ఒప్పించాను.. వివిధ అంశాల పై కేసీఆర్‌కు 40 లెటర్లు రాశాను.. స్పందించలేదు.. అలాంటి వాళ్లు కూడా విమర్శలు చేస్తున్నారని కిషన్ రెడ్డి అన్నారు.

## బండి బోరబండ ప్రచారానికి అనుమతి నిరాకరణ
## పోలీసుల తీరుపై మండిపడ్డ బిజెపి శ్రేణులు

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి మద్దతుగా చేయనున్న ప్రచారంలో భాగంగా బోరబండలో బీజేపీ నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ మీటింగ్‌కు పోలీసులు అనుమతి రద్దు చేశారు. షెడ్యూల్ ప్రకారం బండి సంజయ్ మీటింగ్ గురువారం సాయంత్రం కొనసాగాల్సి ఉంది. తాజాగా ఆయన మీటింగ్ కు పర్మిషన్ ఇవ్వకపోవంతో పోలీసుల తీరుపై బీజేపీ శ్రేణుల మండిపడుతున్నాయి. కాంగ్రెస్ తమపై కుట్రలు చేస్తోందని, కనీసం ప్రచారం చేసుకోనివ్వకుండా ఇలా పర్మిషన్ కూడా ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. అయితే తమ సభకు అనుమతి ఇచ్చి రద్దు చేయడమేంటని బీజేపీ ఎన్నికల ఇంఛార్జీ ధర్మారావు ప్రశ్నించారు. కచ్చితంగా



సాయంత్రం బోరబండలోనే మీటింగ్ జరిపి తీరుతామని స్పష్టం చేశారు. బీజేపీ శ్రేణులంతా భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. బండి సంజయ్ సభకు ఆటంకాలు లేకుండా సహకరించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని వెల్లడించారు.

# చీమల ఫోబియాతో మహిళ ఆత్మహత్య

సంగారెడ్డి: అనేక మంది అనేక రకాల వ్యాధులతో, మానసిక ఇబ్బందులతో చనిపోతుంటారు. ఆరోగ్యం బాగాలేక, లైఫ్ ఫెయిల్యూర్ కావడం, డిప్రెషన్, లోన్ల ఒత్తిడి వంటి కారణాలతో
ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. కానీ ఇందుకు భిన్నంగా తాజాగా జరిగిన ఓ ఘటన తీవ్రంగా కలిచివేస్తోంది. ఎలాంటి ఆరోగ్య సమస్యలు, ఫైనాన్సియల్ సమస్యలు, లైఫ్ ఫెయిల్యూర్ వంటి సమస్యలు లేకపోయినా ఆమె చనిపోయింది. ఆమె ఆత్మహత్య చేసుకోవడానికి ముందు రాసిన సూసైడ్ నోట్ ఒక్కసారిగా షాక్ కు గురి చేస్తోంది. ఇలా కూడా చనిపోతారా? వామ్మో అంటూ ఈ విషయం తెలుసుకున్నవారు ఆశ్చర్యానికి గురవుతున్నారు.సంగారెడ్డిలో జరిగిన ఈ ఘటన తీవ్రంగా కలచివేస్తోంది.ఓ మహిళ అనూహ్యంగా మరణించిన ఘటన సంగారెడ్డి జిల్లాలో జరిగింది. చీమల ఫోబియాతో ఓ గృహిణి ఆత్మహత్య చేసుకుంది. అమీన్ పూర్ మున్సిపాలిటీలోని శర్వా హోమ్స్ లో మనీషా ఉరి వేసుకొని సూసైడ్ చేసుకుంది. చీమల ఫోబియాతో తాను చనిపోతున్నానని, తన కూతురు జాగ్రత్త అంటూ సూసైడ్ నోట్‌లో పేర్కొంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. చీమల ఫోబియాతో మహిళా చనిపోవడంపై గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గృహిణి మరణించడంతో ఆ గ్రామంలో విషాదం నెలకొంది.

# జూబ్లీహిల్స్‌లో ఎవరి ధీమా వారిది

**గెలిచి చేసేదేమీ లేదన్నది ప్రజలకూ తెలుసు**

**గెలవడం కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకే అవసరం**

**ఓడినా గెలిచినా బిజెపికి వచ్చే నష్టం లేదు**

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం హోరాహోరీ పోరు సాగుతోంది. అతిరథ మహారథులంతా ప్రచారంలో దిగారు. కాంగ్రెస్ తరఫున సిఎం రేవంత్, మంత్రులు గల్లీగల్లీ ప్రచారం చేస్తున్నారు. కార్నర్ మీటింగ్‌ల్తో సవాళ్లు విసురుతున్నారు. బిఆర్ఎస్ తరఫున కెటిఆర్ ముందు వరసలో ఉన్నారు. అనేకమంది బిఆర్ఎస్ నేతలు ఉన్నా ఆయనే ముందుండి నడుపుతున్నారు. ఇక బిజెపి నుంచి ఇద్దరు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపిలు తదితరులు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎవరికి వారు విమర్శలు, ప్రతి విమర్శలతో ఈ ఉప ఎన్నిక వేడెక్కింది. గెలిస్తే కాంగ్రెస్‌కు పరువు ఉంటుంది. తమ పథకాలకు ప్రజలు ఆమోదిస్తున్నారని, పాలనను మెచ్చుకుంటున్నారని చెప్పుకోవచ్చు. బిఆర్ఎస్ గెలిస్తే ప్రభుత్వంపై దుమ్మెత్తి పోసే అవకాశం మరింత పెరుగుతుంది. ఎంతమంది వచ్చినా ప్రజలు తమ వెన్నంటే ఉన్నారని చెప్పుకోవచ్చు. ఇక బిజెపి గెలిస్తే నరేంద్రమోడీ ఛరిష్మా అని ప్రచారం చేసుకుంటారు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌లపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని అంటారు. ఎన్నికల తరవాత ఇవే ప్రకటనలు కొంచెం అటుఇటుగా ఉంటాయి. పదేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని ఓటరు మహాశయుడు మరిచిపోలేదు. రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో జరిగిన దురాగాతాలను కూడా గమనిస్తూనే ఉన్నాడు. ఇక, సమయం వచ్చింది. రేవంత్ బుల్డోజర్ పాలనకు తమ సిరా చుక్కతో బుద్ధి చెప్పాలని
జూబ్లీహిల్స్ ఓటర్లను బిఆర్ఎస్ కోరుతోంది. మరో నాలుగు రోజుల్లో జరుగనున్న ఉప ఎన్నికలో హస్తం పార్టీ 30వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తుందని సిఎం రేవంత్




ప్రచారం చేసుకుంటున్నారు. బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటలా పిలిచే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ హ్యాట్రిక్ విజయాలు సాధించారు. దురదృష్టవశాత్తు ఆయన అనారోగ్యంతో మరణించడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో హైదరాబాద్‌లోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఆసక్తి రేకెత్తిస్తున్నది. ఇక మైనార్టీలు ఎక్కువగా ఉన్న జూబ్లీహిల్స్‌లో ఆ వర్గం ఓటర్లను ఆకట్టుకోవడానికి అజారుద్దీన్‌కుఅ త్యవసరంగా మంత్రి పదవి కట్టబెట్టారు. దీంతో వారి మద్దతు కొంత కాంగ్రెస్ సాధించిందనే చెప్పాలి. ఎంఐఎం కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వడం కలసివచ్చే అంశం. ఓటర్లు ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా ఓటేసే అవకాశాలు ఉన్నాయని బిజెపి, బిఆర్ఎస్ ఆశగా ఉన్నాయి. ఇదే సందర్భంలో బిఆర్ఎస్ సొంత సర్వేలతో హడలెత్తించే ప్రయత్నంలో ఉంది. ప్రతి సర్వేలోనూ కారు దూసుకుపోయినట్టు ఉందని చెబుతోంది. . జూబ్లీహిల్స్ ఓటర్లలో 48 శాతం మంది కేసీఆర్ పార్టీకి మద్దతు ప్రకటించగా.. కాంగ్రెస్‌కు 42శాతం, బీజేపీకి 9శాతం మంది ఓటేస్తారని ముందే చెప్పుకుంటున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురనున్నట్టు సర్వే తేల్చిందని ప్రచారం చేసుకుంటున్నారు. రేవంత్ పాలనలో పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి బాగుందా?, కేసీఆర్ పాలనలో పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి బాగుందా? అనే ప్రశ్న ఇప్పుడు ఇక్కడ ఉత్పన్నం కానేకాదు. ఎందుకంటే ఇక్కడ ప్రభుత్వ అజమాయి షీయే ఉంటుంది.

ఉదయం



## పిడుగురాళ్ల శ్రీ భానోదయ విద్యార్థుల ప్రభంజనం

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, నవంబర్ 06 :**



ఇటీవల నరసరావుపేట ఎస్ఎస్ఎన్ కాలేజీలో రాష్ట్రస్థాయి ఫ్లోర్ బాల్ పోటీలు జరిగాయి అని పిడుగురాళ్ల పట్టణంలోని శ్రీ బానోదయ స్కూల్ డైరెక్టర్ ఎస్. శివారెడ్డి తెలిపారు. ఈ పోటీల్లో పిడుగురాళ్ల శ్రీ భానోదయ స్కూల్ విద్యార్థులు పాల్గొని అండర్ 12 విభాగం నుంచి మూడో బహుమతి గెలుపొందడం జరిగింది అని ఆయన తెలిపారు. ఈ టీములో షేక్ నిహాల్ ఏడవ తరగతి, పి. సంతోష్ ఏడవ తరగతి, ఎన్. విశాల్ విశాల్ ఏడవ తరగతి, ఎం. మణికుమార్ బాబు ఏడవ తరగతి, జి. మణికంఠ ఏడవ తరగతి, జి. హర్ష ఏడవ తరగతి, వై. అనిల్ ఆరవ తరగతి విద్యార్థులు పాల్గొని మూడవ బహుమతి గెలుపొందడం జరిగింది అని శివారెడ్డి తెలిపారు. గెలుపొందిన విద్యార్థులను స్కూల్ డైరెక్టర్ ఎస్ శివారెడ్డి, స్కూల్ పిడి కె. ప్రవీణ్ స్కూల్ టీచర్స్, తల్లిదండ్రులు, విద్యార్థులను అభినందించారు. తరువాత ఢిల్లీలో జాతీయస్థాయిలో జరగబోయే పోటీలకు స్కూల్ విద్యార్థులు పాల్గొంటున్నారని స్కూల్ డైరెక్టర్ ఎస్. శివారెడ్డి తెలిపారు.

## పోరాట స్ఫూర్తితోనే ఉన్నత స్థితికి చేరాలి

**రాయచోటి, నవంబర్ 06: (ఉదయం ప్రతినిధి )**

విద్యార్థులు విద్యనే కాకుండా క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా మేటిగా రాణించాలని అన్నమయ్య జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవి పేర్కొన్నారు .అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో గురువారం రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాస్థాయిలో వ్యాసరచన, వకృత్వ, క్విజ్ పోటీలు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ పోటీలలో జిల్లాలోని 25 ప్రభుత్వ, ఎయిడెడ్ జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేశారు. ఎంపికైన వారిలో మొదటి స్థానంలో



రాయచోటి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం హెచ్ ఇ సి విద్యార్థిని షేక్ అబ్దుల్ మిస్బా, ద్వితీయ స్థానంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం సీఈసీ విద్యార్థిని అఫ్సా, మూడవ స్థానంలో గుర్రంకొండకు చెందిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని హారిక లు ఎంపికయ్యారు జిల్లా స్థాయిలో ఎంపికైన ముగ్గురు విద్యార్థులు ఈనెల 7న జరిగే జోనల్ సాయికి పంపడం జరుగుతుందని ఇంటర్మీడియట్ విద్య జిల్లా అధికారి రవి తెలిపారు.అన్నమయ్య జిల్లా రాయచోటి నందు, రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని, జిల్లాస్థాయిలో వ్యాసరచన, వక్తృత్వ మరియు క్విజ్ పోటీలు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవి అధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ పోటీలలో అన్నమయ్య జిల్లాలోని 25 ప్రభుత్వ మరియు ఎయిడెడ్ జూనియర్ కళాశాలల విద్యార్థినీ,విద్యార్థులు 75 మంది పాల్గొనడం జరిగినది. జిల్లా స్థాయి లో ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేసి, జోనర్ స్థాయికి పంపడం జరిగింది.విజేతలుప్రథమస్థానము - షేక్-అబ్బుల్ మిస్బ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, రాయచోటి.ద్వితీయ స్థానముహఫ్స ప్రభుత్వ బాలికల జూనివర్ కళాశాల,రాయచోటి.తృతీయస్థానముహారికప్రభుత్వ జూనియర్ కళాశాల, గుర్రంకొండ విజేతలుగా నిలిచారు. మొదటి బహుమతి సాధించిన విద్యార్థిని.

## సిద్దిపేట ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించిన

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**




ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాంపల్లి గ్రామానికి చెందిన పెద్దమనిషి బాల మల్లయ్య విద్యార్థులతో మాట్లాడుతూ. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి. హెల్మెట్ ధరించకపోవడం వల్ల చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు. సీపీ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు నేను మీ అందరికీ ఈ విషయాన్ని తెలియజేస్తున్నాను. అని అన్నారు.బాల మల్లయ్య మాట్లాడుతుండగా విద్యార్థులు శ్రద్ధగా వింటూ, ఆయన మాటలతో ఆకట్టుకుని, చప్పట్లతో ప్రాంగణం మార్మోగించడం గమనార్హం.ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్ విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. ముఖ్యంగా కాలేజీ విద్యార్థులు చట్టబద్ధంగా లైసెన్స్ పొంది మాత్రమే వాహనాలు నడపాలని సూచించారు.ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.ట్రాఫిక్ నియమాలను పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత. చిన్న తప్పిదం కూడా ప్రాణనష్టానికి దారితీసే అవకాశం ఉంది. కాబట్టి ప్రతి విద్యార్థి ట్రాఫిక్ రూల్స్‌ను గౌరవించి, ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈనెల 9న నంద్యాలలో వాల్మీకుల మౌన దీక్ష.ఎంవిఆర్పీఎస్

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



ఈనెల 9వతేది ఆదివారం నంద్యాల కలెక్టర్ ఆఫీస్ సమీపంలో మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజాసమితి ఎం వి ఆర్ పి ఎఫ్ ఆధ్వర్యంలో మౌనదీక్ష చేపడుతున్నట్లు మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు బోయ పులికొండన్న,రాష్ట్ర ఉపాధ్యక్షులు టీ.జి నాగేశ్వరరావు లు ప్రకటించారుగురువారం ఉదయం నంద్యాల స్థానిక కార్యాలయంలో జిల్లా ముఖ్యనేతల సమావేశంలో వారు మాట్లాడుతూ 67 ఏళ్లుగా గద్దెనెక్కిన పాలకులు ప్రతి ఎన్నికల ముందు వాల్మీకులను ఎస్టి లుగా పునరుద్దరిస్తాం మేము అధికారంలోకి వస్తే అని ఎన్నికలలో గెలువగానే మరచిపోవటం ఓ అలవాటుగా మారిపోయిందని 2017 లో ఇప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడుగారు ఈ రాష్ట్రంలో ప్రాంతీయ వ్యత్యాసంగా ఏజన్సీ 5 జిల్లాల్లో వాల్మీకులు ఎస్టిలుగా,8జిల్లాలో ఉన్న మైదానప్రాంత వాల్మీకులు బీసీ లుగా ఉన్నారని ఓ సత్యపాల్ కమిటీ వేసి రిపోర్ట్ తెప్పించుకొని నిండు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపితే 2 పర్యాయాలు సవరణ పేరుమీద వెనక్కు వస్తే ఒకసారి సవరణ చేసి పంపారు,మళ్ళీ రెండవ పర్యాయం పంపకముందే ప్రభుత్వం మారింది వచ్చిన ప్రభుత్వం కూడా ఇలానే వాల్మీకులతో ఆటలాడుకుంది,ఇప్పుడు కొత్తగా వచ్చి మళ్ళీ ముఖ్యమంత్రిగారు బాధ్యతలు చేపట్టిన రోజునుండి వివిధ రూపాలలో ఉద్యమిస్తున్నా స్వయంగా కలిసి కేంద్ర పెద్దలతో మాట్లాడి పార్లమెంటులో ఆమోదం పొందేలా చూడండని ప్రాధేయ పడుతున్నా ఎక్కడ వాల్మీకుల ప్రస్తావన వారు తేకుండా ఉన్నారు అందుకే వాల్మీకులు తమ నిరసన గళం మౌన దీక్ష ద్వారా తెలపాలని ఈ దీక్ష ద్వారా నైనా ప్రభుత్వంలో చలనం వస్తుందనే నమ్మకంతో 9న నంద్యాలలో భారీ మౌనదీక్ష కలెక్టర్ ఆఫీస్ సమీపంలో చేస్తున్నామని ఈ దీక్షకు వాల్మీకి బిడ్డలు భారీగా తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి జయరాం,లీగల్ అడ్వైజర్ లాయర్ బోయ సుబ్బారాయుడు,పాణ్యం నియోజకవర్గ నేతలు శ్రీనివాసులు, సత్యాలు,నాయుడు,బనగానపల్లె నేతలు భాస్కర్,పురుషోత్తం,శ్రీశైల నియోజకవర్గనేతలురమణ,శ్రీనివాసులు, రాజు,సుంకులయ్య ,ఆళ్లగడ్డ నేతలురమణ,శ్రీనివాసులు,నందికొట్కూరునేతలురాముడు,సురేష్,రఘు,రవి,రమణ,వెంకటేశ్వర్లు నంద్యాల నేతలు హరనాథ్,పుల్లయ్య, పరమేష్,మల్లికార్జున, శివ,శ్రీను,కుమార్ ,సాయి,నగేష్ ,రమేష్,మహేష్,లక్షమయ్యా,రమణ,చిన్న హరి,ఓబులేష్,శేఖర్,రవి,సురేష్,మధు,వెంకటేశ్వర్లు, బాలనాయుడు, వినోద్,వెంకటేశ్వర్లు ,గోస్పాడు నేతలు సుబ్బయ్య,రమేష్, శ్రీను,మాధవ్,మహాదేవ్,మద్దిలేటి,బాలరంగడు,పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## నరసరావుపేట మున్సిపాలిటీలో రూ. 62 లక్షలతో అభివృద్ధి పనులు

### ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

**నరసరావుపేట, ఉదయం న్యూస్, నవంబర్ 06:**



నరసరావుపేట మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు రూ. 62 లక్షలతో గురువారం ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేశారు. పట్టణంలో 11వ వార్డు సీబీఐటీ స్కూల్ లైన్‌లో రూ.55 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఇందులో పల్నాడు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (%ూఖణూూ%) గ్రాంటు రూ.25 లక్షలు, బీపీఎస్-ఎల్ఆర్ఎస్ గ్రాంటు రూ.30 లక్షలతో కలిపి మొత్తం రూ.55 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు, డ్యూయల్ డ్రైనేజీ వ్యవస్థకు డాక్టర్ అరవిందబాబు శంకుస్థాపన చేశారు. "ప్రతి వీధిలోనూ నీరు నిలవకుండా, వాహనాలు సునాయాసంగా ప్రయాణించేలా చేయడమే లక్ష్యం" అని ఎమ్మెల్యే ఈ సందర్భంగా స్పష్టం చేశారు. 15వ వార్డు కొండలరావుపేటలోమున్సిపల్ జనరల్ ఫండ్‌తో రూ.7 లక్షలతో నిర్మించిన 400 మీటర్ల సీసీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించి, స్థానికులతో మమేకమయ్యారు. "చిన్న పనైనా ప్రజల ఇంటి ముందు వరకు చేర్చడమే నా బాధ్యత" అని ఆయన హామీ ఇచ్చారు.కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు, డిఈ షేక్ మహమ్మద్ రఫీక్, ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు.



## కొండపోచమ్మ సాగర్ జలాశయం నుండి జగదేవ్ పూర్ మండలం

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**

డెలివరీ కెనాల్ గేట్ లలో సాంకేతిక లోపం తలెత్తడం వల్ల గేట్లు మూసివేత జరగడం లేదనీ నీటిపారుదల శాఖ అధికారులు తెలిపగానే జిల్లా కలెక్టర్ కె. హైమావతి డెలివరీ కెనాల్ పరిశీలించి ఇరిగేషన్ డిఈ, ఏఈ లు ప్రయత్నించిన మూతపడకపోగా ఈ సమస్యను జిల్లా ఇంచార్జీ మంత్రి సమాచారం అందించగానే గురువారం జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర నీటి పారుదల అధికారులు బృందం కొండపోచమ్మ సాగర్ జలాశయ డెలివరీ కెనాల్ ను పరిశీలించి మూసివేయడానికి కావలసిన ప్రణాళికను సిద్ధం చేసి సాంకేతిక లోపం గల కారణాలను గుర్తించి తక్కువ సమయంలో మూత పడేలా చర్యలు తీసుకోవాలని నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. గేట్లు తెరవడానికి మరియు మూయడానికి భవిష్యత్ లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు.

అనంతరం కొండ పోచమ్మ సాగర్ కట్ట వెంబడి గల ముంపు ప్రాంతాన్ని పరిశీలించి పరిష్కారానికై ప్రణాళిక సిద్ధం చెయ్యాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు.

కలెక్టర్ వెంట ఆర్డీఓ చంద్రకళ, ఇరిగేషన్ శాఖ అధికారులు ఎస్ఈ లక్ష్మణ్, సిఈ శివ ధర్మ తేజ, ఈఎన్ సి జెనరల్ హమ్జత్ ఉస్సేన్, ఈఈ శ్రీనివాస్, డిఈ, ఏఈ, తహసిల్దార్లు తదితరులు ఉన్నారు.

## జాబ్ మేళా

**నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ...ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ తరుపున, ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ గారి దంపతులు మరియు టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీ ఆళ్లగడ్డలోని కెవి సుబ్బారెడ్డి కాలేజ్ నందు 10 కంపెనీలతో 800 జాబ్స్ తో జాబ్ మేళా నిర్వహించనున్నారు, కావున ఆళ్లగడ్డ తాలూకా నిరుద్యోగ యువతీ యువకులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు తెలియజేశారు..

## నేడు ప్రజలంతా వందేమాతరం గేయం ఆలపించాలి : కేంద్రం ఆదేశాలు



వందేమాతరం గేయం రచించి 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలని కేంద్రం నిర్ణయించింది. ఈనెల 7న ఉ.10 గంటలకు దేశ ప్రజలంతా వందేమాతర గేయం ఆలపించాలని కోరింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలంటూ అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. గవర్నర్లు, సీఎంల నేతృత్వంలో విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, వ్యాపారస్థులు ఇందులో పాల్గొనేలా చూడాలని సూచించింది.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే యరపతినేని

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, నవంబర్ 06 :**



పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణంలో షాదీఖానా నందు షేక్ అబ్దుల్ రజాక్ కుమారుడు షోఫీ సైలాని వలిమా (వివాహ రిసెప్షన్) కు గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు విచ్చేసి నూతన వధూవరులు (షోఫీ సైలాని - నూర్ ఎ చెష్మి) లను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే తో పాటు తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తల, అభిమానులు పాల్గొన్నారు.

## ఆలమూరు నుండి ఆళ్లగడ్డ కు విద్యార్థి బస్ నడపాలని ఆర్టీసీ డిఎంకు వినతిపత్రం సమర్పించిన ఎస్ఎఫ్ఐ నాయకులు.

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆళ్లగడ్డ లోని పలు విద్యాసంస్థల్లో చదువుకుంటున్న హైస్కూల్ విద్యార్థులు ప్రతిరోజు ఆలమూరు గ్రామం నుండి ఆళ్లగడ్డకు స్కూలుకు వచ్చి పోవుటకు ఆర్టీసీ బస్సు లేకపోవడం వల్ల విద్యార్థులు అందరూ చాలా ఇబ్బందులు అవస్థలు పడుతున్నారని, అందుకోసం ఆళ్లగడ్డ ఆర్టీసీ డిపో మేనేజర్ గారు విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రతిరోజు ఆలమూరు నుండి ఆళ్లగడ్డ కు విద్యార్థి బస్సును నడపాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు లతీఫ్ మరియు విద్యార్థులందరూ కలసి ఆర్టీసీ డిపో మేనేజర్ గారికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపో వారు స్పందిస్తూ రేపటి నుండే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో విద్యార్థి బస్సును నడుపుతామని అధికారులు హామీ ఇచ్చారు. అందుకు ఎస్ఎఫ్ఐ నాయకులు లతీఫ్, అరీషద్, సమీర్, విగ్నేష్, విద్యార్థులు మధు, మోహన్, అసిఫ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొనీఆర్టీసీ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఇన్సూరెన్స్ 5,00,000 లక్షల రూపాయల చెక్ మంజూరు

**నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ...**
**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



సిరివెళ్ల గ్రామానికి చెందిన అత్తర్ గౌస్ మొద్దీన్ కుమారుడు అత్తర్ అస్లాం గత కొద్ది రోజుల క్రితం నంద్యాలలో బైక్ యాక్సిడెంట్ లో మృతి చెందడం జరిగింది, టిడిపి సభ్యత్వ నమోదు ఉండడడం వలన, టిడిపి పార్టీ నుంచి ప్రమాద బీమా తరుపున ఇన్సూరెన్స్ 5,00,000 లక్షల రూపాయల చెక్ మంజూరు కావడం జరిగింది, ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్ 5 లక్షల రూపాయల చెక్కును అందించడం జరిగింది..కుటుంబ సభ్యులు సీఎం చంద్రబాబు నాయుడు గారికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు...

## ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసి కారులో తీసుకెళ్లి శ్రీశైలం ప్రాజెక్ట్‌లో శవాన్ని పడేసి ఘోర నాటకం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్,ఐపీఎస్.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



72 గంటల్లోనే కేసు ఛేదించిన వనపర్తి సిఐ బృందం కృషి.వనపర్తి సీఐ దర్యాప్తుతో వెలుగులోకి వచ్చిన సంచలన హత్య కేసు. వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్వనపర్తి పట్టణ పోలీస్టేషన్ పరిధిలో పానుగల్ రోడ్డు గణేష్ నగర్ కు చెందిన నాగమణి ప్రియుడు శ్రీకాంత్ లను భయంకరమైన హత్య కేసులో నిందితులుగా గుర్తించారు. ప్రియునితో కలిసి ఆమె భర్తను అక్టోబర్ 25వ తేదీన రాత్రి సమయంలో మద్యంతో మత్తెక్కించి, కూలర్ తాడు సహాయంతో కురుమూర్తిని గొంతు బిగించి హత్య చేసి సెల్ఫ్ డ్రైవింగ్ కారును అద్దెకు తీసుకుని శ్రీశైలం ప్రాజెక్టు సమీపంలో శవాన్ని పడేసి, అనుమానం రాకుండా వనపర్తి పట్టణ పోలీస్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. కానీ పోలీసుల క్షుణ్ణ దర్యాప్తు, టెక్నికల్ సాక్ష్యాలు, సీసీటీవీ ఆధారాలతో నిందితులు దొరికిపోయారు.నేరం ఎంత చాకచక్యంగా చేసినా నిజం బయటపడుతుందనే విషయం ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలి.

నిందితుల వివరాలు

A1- కేకుల నాగమణి

A2- నందిమల్ల శ్రీకాంత్ నందిమల్ల గడ్డ, మెట్టుపల్లి వనపర్తి.ఈ కేసును చేదించడంలో కీలకపాత్ర పోషించిన వనపర్తి సీఐ, కృష్ణయ్య, వనపర్తి పట్టణ ఎస్సైలు, హరిప్రసాద్, శశిధర్, చిన్నంబావి ఎస్సై, జగన్,ఎస్పీకార్యాలయం ఎస్సై, రాము, మరియు పోలీసుకానిస్టేబుళ్లు, నవీన్ గౌడ్, అభిషేక్ లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి నగదు రివార్డులు అందజేశారు. ఈ సమావేశంలో వనపర్తి డిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, వనపర్తి సిఐ, కృష్ణయ్య, వనపర్తి పట్టణ ఎస్సైలు, హరిప్రసాద్, శశిధర్, ఎస్పీ కార్యాలయం ఎస్సై, రాము, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఉదయం
ఎడిటర్: సి. శేఖర్ యం

# ఉచిత విద్యుత్ పై అయోమయంలో రజక వృత్తిదారులు.గోపి రజక

**ఉదయం న్యూస్ వనపర్తి.**



18 నెలలుగా బిల్లులు రాక వృత్తిదారులపై విద్యుత్ అధికారుల ఒత్తిడి కేతూరి శివన్న తక్షణమే బకాయిలు విడుదల చేయాలి - నాగేష్ తెలంగాణలో 250 యూనిట్ల ఉచిత విద్యుత్ గత ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాన్ని ఈ ప్రభుత్వం కొనసాగిస్తుందని బిసి మంత్రి పొన్నం ప్రభాకర్ గతంలో చెప్పడం జరిగింది కాని 18 నెలలుగా బిల్లులు రాక అయోమయంలో వృత్తి దారులు ఉన్నారని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక అన్నారు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలోని జిల్లా కార్యాలయంలో 6-11-2025 గురువారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు కేతూరి శివన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్యనాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 73 వేల మంది రజక వృత్తి దారులు ఉచిత విద్యుత్ పై ఆధారపడి ఇస్త్రీ చేస్తున్నారని కానీ 18 నెలలుగా ఒక్కొక్కరికి వెయ్యిలలో బిల్లులు రావడం విద్యుత్ అధికారులు కట్టాలని ఒత్తిడి చేయడం ఈవిధంగా ఇస్త్రీ చేసే వృత్తిదారులు అయోమయంలో పడ్డారని గోపి రజక అన్నారు. కరెంట్ డిపార్ట్మెంట్ కు కోట్లలో ఉన్న ఉచిత విద్యుత్ బకాయి బిల్లులను తక్షణమే ప్రభుత్వం చెల్లించి వృత్తిదారులను ఆదుకోవాలి వారన్నారు. బీసీ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారిని గతంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర కమిటీ వారిని కలిసి విషయాన్ని వివరించడం జరిగింది కాబట్టి వారు పెద్ద మనస్సు చేసుకొని తక్షణమే ఉచిత విద్యుత్ బిల్లుల బడ్జెట్ విడుదల చేస్తారని రాష్ట్ర రజక కులవృత్తిదారులు ఆశాభావంతో ఉన్నారని వారన్నారు.

కార్యక్రమంలో జిల్లా ఉద్యోగుల సంఘం నాయకులు సి.సతీష్ దర్మపుర్ ,పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మడెలయ్య నాగేష్,పట్టణ ప్రధాన కార్యదర్శి మైబు రజక తదితరులు పాల్గొన్నారు

## స్వదేశీ వస్తు వినియోగం మన దేశ బలం - అభిరుచి మధు

**ప్రజల్లో స్వదేశీ భావనను మేల్కొల్పిన భాజపా**

**బేతంచర్ల ఉదయం న్యూస్ నవంబర్ 06-:**



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్వదేశీ వస్తు వినియోగం %-% మన దేశ బలం నినాదంతో బేతంచెర్లలో విస్తృతంగా ప్రచారం జరిగింది.నంద్యాల జిల్లా భాజపా అధ్యక్షులు అభిరుచి మధు అధ్యక్షతన, స్థానిక నాయకుల సమక్షంలో పార్టీ కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రజలతో స్వదేశీ వస్తు వినియోగం చేయాలని, విదేశీ ఉత్పత్తులపై ఆధారపడకూడదని ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా అభిరుచి మధు మాట్లాడుతూ %-% స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. యువత, మహిళలు, వ్యాపారవేత్తలు స్థానిక ఉత్పత్తులను ఉపయోగించడం ద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడాలి అన్నారు.

బేతంచెర్లలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు డి. ఆంజనేయులు, టౌన్ కార్యదర్శి కౌశిక్, జనరల్ సెక్రటరీ రమేష్ బాబు, జి. హరి, జిల్లా కార్యదర్శి మోహన్, జిల్లా ఉపాధ్యక్షుడు రమణ తదితరులు పాల్గొన్నారు.

స్వదేశీ వస్తు వినియోగం పట్ల ప్రజల్లో సానుకూల స్పందన వ్యక్తమైంది. పార్టీ నాయకులు ప్రజల మధ్య కరపత్రాలు పంపిణీ చేస్తూ స్వదేశీ వస్తువుల వినియోగంపై అవగాహన కల్పించారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుఅధ్యక్షతనసచివాలయంలో డేటా ఆధారిత పాలనపై సదస్సు

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



డేటా ఆధారిత పాలనపై సదస్సును ఉద్దేశించి ప్రసంగించిన ముఖ్యమంత్రి చంద్రబబాబుదీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలిఅదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలను రూపొందించాం.ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నదే అధికారులు, ప్రజాప్రతినిధుల ప్రాధాన్యత కావాలిగ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చుకుని సమర్ధంగా ఆ విభాగాన్ని వినియోగించుకుందాంఅంతా కలిసి కట్టుగా పనిచేసి ఇటీవల వచ్చిన తుఫాన్‌ను టెక్నాలజీ వినియోగంతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని బాగా తగ్గించగలిగ్నా రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగాం,్న డేటా ఆధారిత పాలన అనేది ఇప్పుడు అత్యంత కీలకమైన అంశంగా మారింది. క్వాంటం కంప్యూటర్‌ను వచ్చే జనవరి నుంచేఅమరావతిలోప్రారంభించబోతున్నాం సీఎఫ్ఎంఎస్ వ్యవస్థ ద్వారా సమర్ధంగావనరుల్నివినియోగించగలుగుతున్నాం గత ప్రభుత్వ చేసిన విధ్వంసాన్ని చక్కదిద్దుతూ ఉన్న సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని కోరుతున్నానునెలవారీ, త్రైమాసిక లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఫలితాలను సాధించాలని సూచిస్తున్నానునిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగానే ప్రభుత్వం పౌరసేవలు అందించాల్సిఉందిప్రతీనియోజకవర్గానికీ ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్ ఫోర్సు ఏర్పాటు చేసి విజన్ ప్లాన్ అమలు చేస్తాం. ఆర్టీజీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి ఆయా శాఖలకు అప్పగిస్తున్నాందానికి అనుగుణంగానే నిర్ణయాలు వేగంగా తీసుకోవాల్సి ఉంటుంది.

# మానవత్వానికి ప్రతీక సిద్దిపేట సిపి ఎస్. ఎం. విజయ్ కుమార్

## సామాన్యుడితో మమేకమై సమస్యల పరిష్కారం

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**




పోలీస్ కమిషనర్ కార్యాలయం అంటేనే సామాన్యులకు కాస్త బెరుకుగా ఉంటుంది. కానీ, సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్. ఎం. విజయ్ కుమార్ ఆ అపోహలను తొలగిస్తున్నారు. తన కార్యాలయానికి వచ్చిన ఒక సామాన్య పెద్దమనిషి పట్ల ఆయన చూపిన ఆదరణ ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమైంది.

?తమ గోడు వెళ్లబుచ్చుకోవడానికి వచ్చిన ఆ వృద్ధుడిని సిపి ఆప్యాయంగా పలకరించారు. ఆయనకు ఎదురుగా కుర్చీ వేసి కూర్చోబెట్టి, స్వయంగా టీ తెప్పించి ఇచ్చారు. ఆ తర్వాత,ఏంటి తాతా ఏం సమస్య వచ్చింది? అంటూ ఎంతో ఓపికగా ఆయన చెప్పినదంతా విన్నారు.

చట్టం దృష్టిలో పేద, మధ్యతరగతి, ధనిక అనే తారతమ్యాలు లేవని, అందరూ సమానమే అని స్పష్టం చేశారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా, సామాన్య ప్రజల సమస్యలను తెలుసుకొని, వాటిని తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఉన్నతాధికారి హోదాలో ఉండి కూడా, సామాన్యుడి స్థానంలో నిలబడి ఆలోచించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ చర్య, పోలీసు శాఖపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని మరింత బలోపేతం చేస్తుందని, పోలీసులు మన స్నేహితులే అన్న భావనను కలిగిస్తుంది.

# రేషనలైజేషన్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయండి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల, ప్రతినిధి ఉదయం న్యూస్**




జిల్లాలో పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని ఈఆర్ఓ, ఎఈఆర్ఓలకు జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన సమావేశంలో ఆమె ఈఆర్ఓలు, రాజకీయ పార్టీ ప్రతినిధులతో రేషనలైజేషన్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు.లిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియలో ప్రతిపాదించిన కేంద్రాలను స్వయంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం ధృవీకరించి ప్రతిపాదనలు సమర్పించాలని ఈఆర్ఓ, ఎఈఆర్ఓలను ఆదేశించారు. సదరు ప్రతిపాదనలను రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో పునఃపరిశీలన అనంతరం ఎన్నికల కమిషన్‌కు నివేదిక పంపిస్తామన్నారు. ఇందుకు సంబంధించి ప్రతి ఈఆర్ఓ, ఎఈఆర్ఓ తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను ప్రత్యక్షంగా సందర్శించి, సంబంధిత స్కెచ్‌లు సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలో నదులు, గుట్టలు దాటలేని లేదా రెండు కిలోమీటర్లకు మించి ప్రయాణించాల్సిన ఓటర్ల కోసం కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో మొత్తం 1629 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వాటిలో ఐదు కేంద్రాల పేర్లను (శ్రీశైలం-4, బనగానపల్లె-1) మార్చడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే 36 పోలింగ్ కేంద్రాల మార్పుకు ప్రతిపాదనలు అందాయని, వీటిలో ఆళ్లగడ్డ-9, శ్రీశైలం-6, నంద్యాల-13, బనగానపల్లె-1, డోన్-7 కేంద్రాలు ఉన్నాయని వివరించారు. ఇక నూతనంగా 113 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు అందాయని, వీటిలో ఆళ్లగడ్డ-13, శ్రీశైలం-8, నంద్యాల-48, బనగానపల్లె-29, డోన్-5, నందికొట్కూరు-10 కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. కొత్త కేంద్రాలు ఏర్పాటయ్యాక జిల్లాలో మొత్తం 1742 పోలింగ్ కేంద్రాలు అందుబాటులోకి రానున్నాయని వివరించారు.కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు సమయంలో ఒకే కుటుంబ సభ్యులు వేర్వేరు కేంద్రాల్లో ఉండకుండా, అందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అలాగే నూతన పోలింగ్ కేంద్రాలు ప్రైవేట్ పాఠశాలలు లేదా కళాశాలల భవనాల్లో ఏర్పాటు చేయకూడదని, రాజకీయ పార్టీ ప్రతినిధులతో అనుబంధం ఉన్న ప్రైవేటు స్థలాలను ఉపయోగించరాదని స్పష్టం చేశారు. పిఆర్‌పి యాక్ట్ 1950, సెక్షన్ 13(బి) ప్రకారం బిఎల్ఓలను ఎంపిక చేసినట్లు కలెక్టర్ తెలిపారు. బిఎల్ఓలు సరైన రీతిలో విధులు నిర్వర్తించకపోతే కఠిన చర్యలు తప్పవన్నారు. ఓటర్ల జాబితాలో నమోదు, చేర్పులు, మార్పులు, తొలగింపులు వంటి అంశాలను ఎన్నికల నిబంధనల మేరకు జాగ్రత్తగా చేపట్టాలని ఆమె ఆదేశించారు. ఎన్నికల విభాగానికి సంబంధించిన ఆపరేటర్ పోస్టుల భర్తీని త్వరితగతిన పూర్తి చేసే చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు.

రాజకీయ పార్టీ ప్రతినిధులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆళ్లగడ్డలో ఉన్న ఒక పోలింగ్ కేంద్రం స్థానిక శాసనసభ్యుని ఇంటి సమీపంలో ఉందని, దానిని మార్పు చేయాలని కోరారు.అలాగేపాండురంగాపురం%-%బాపూజీ నగర్ ప్రాంతంలో సుమారు 1200 మంది ఓటర్లు ఉన్నందున అక్కడ ప్రత్యేక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. పోలింగ్ కేంద్రాల ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలు వేర్వేరుగా ఉండేలా చూడాలని సూచించారు. రాబోయే ఎన్నికల సమయంలో గర్భిణీ స్త్రీలకు హోమ్ ఓటింగ్ సదుపాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్, ఆర్డీఓలు విశ్వనాథ్, నరసింహులు, శివనాగజ్యోతి, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులైన కాంగ్రెస్ పార్టీ తరపున సయ్యద్ రియాజ్ బాషా, వైయస్సార్సీపి తరపున సాయిరాం రెడ్డి, టిడిపి తరపున ప్రసాద్ రెడ్డి, శివరాం రెడ్డి బిజెపి తరపున కసెట్టి చంద్రశేఖర్, సిపిఐ తరపున నరసింహులు, బహుజన సమాజ్ పార్టీ తరపున కె. శ్రీనివాసులు, ఆమ్ ఆద్మీ పార్టీ తరపున ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.లి

# నంద్యాల ఐఎంఏ మహిళా విభాగ నూతన కార్యవర్గం

**అధ్యక్షురాలుగా డాక్టర్ మాధవి**

**కార్యదర్శులు గా డాక్టర్ సునీత,డాక్టర్ శైలజ**

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**





నంద్యాల ఐఎంఏ మహిళా విభాగం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేసుకున్నారు.250 మంది మహిళా వైద్యులు నంద్యాల ఐఎంఏ లో ఉన్నారు.రెండు సంవత్సరాల పదవీ కాలానికి 38 మంది తో పూర్తిస్థాయి కార్యవర్గాన్ని సీనియర్ మహిళా వైద్యులు డాక్టర్ నాగమణి, డాక్టర్ నర్మద, డాక్టర్ వసుధ,డాక్టర్ లక్ష్మీ సౌజన్య పర్యవేక్షణలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు.ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం నూతన అధ్యక్షురాలు గా మధు చిన్నపిల్లలఆసుపత్రినిర్వాహకురాలు,సీనియర్ అనస్తిషియా వైద్య నిపుణులు డాక్టర్ మాధవి ఎంపికయ్యారు. డాక్టర్ పెసల సునీత, డాక్టర్ శైలజ కార్యదర్శులుగా ఎన్నుకోబడ్డారు. కోశాధికారిగా డాక్టర్ హరిత,ఉపాధ్యక్షులుగా డాక్టర్ నాగ రేఖ,డాక్టర్ ధనలక్ష్మి, సంయుక్త కార్యదర్శులుగా డాక్టర్ శశికిరణ్, డాక్టర్ నెట్ల శిల్ప, డాక్టర్ సింధుశ్రీ ,డాక్టర్ గీతావాణి, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా డాక్టర్ వేమిరెడ్డి రాధిక, డాక్టర్ రజని, డాక్టర్ తనూజ, డాక్టర్ దివ్య తేజ, సహ కోశాధికారులుగా డాక్టర్ లలిత, డాక్టర్ మల్లీశ్వరి ఎంపిక కాగా, కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ సునీత,డాక్టర్ అనూష హేమంత్, డాక్టర్ కీర్తి, డాక్టర్ అనిత, డాక్టర్ భారతి, డాక్టర్ ప్రియదర్శిని, డాక్టర్ వకుల క్రాంతి, డాక్టర్ మధు ప్రీతి, డాక్టర్ స్ఫూర్తి, డాక్టర్ ప్రసన్నలక్ష్మి, డాక్టర్ అనూష గింజుపల్లి, డాక్టర్ ఫాతిమా, డాక్టర్ భాగ్యలక్ష్మి, డాక్టర్ అనుప్రియ, డాక్టర్ శివజ్యోతి, డాక్టర్ చరిష్మా లు ఎన్నికయ్యారు. ఐఎంఏ రాష్ట్ర విభాగం లో ఉన్న డాక్టర్ వసుధ, డాక్టర్ లక్ష్మీ సౌజన్య, గతంలో నంద్యాల ఐఎంఏ మహిళా విభాగానికి నాయకత్వం వహించిన డాక్టర్ నాగమణి, డాక్టర్ నర్మద, డాక్టర్ కల్పన, డాక్టర్ అరుణ కుమారిలు ప్రత్యేక ఆహ్వానితులుగా కార్యవర్గ సమావేశంలో పాల్గొంటారు. నూతన నంద్యాల ఐఎంఏ మహిళా విభాగానికి ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర రెడ్డి ,రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, కార్యదర్శి డాక్టర్ పనీల్ కుమార్, డాక్టర్ సహదేవుడు, డాక్టర్ అనిల్ కుమార్ అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా నూతన ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి, కార్యదర్శులు డాక్టర్ సునీత,డాక్టర్ శైలజ లు మాట్లాడుతూ నంద్యాల ఐఎంఏ మహిళా విభాగం ద్వారా గత కొన్ని సంవత్సరాలుగా గిరిజన ప్రాంతాలలో వైద్య శిబిరాలు, విద్యాసంస్థలలో బాలికలకు ఆరోగ్య అవగాహన సదస్సులు, వైద్య శిబిరాలు నిర్వహిస్తూ వస్తున్నామని ఈ సేవా కార్యక్రమాలను కొనసాగించడం జరుగుతుందని అన్నారు. నంద్యాల గైనకాలజీ వైద్యుల సంఘం తో కలిసి సంయుక్తంగా వైద్యులకు ఆధునిక ఆవిష్కరణలపై నిరంతర వైద్య విద్య సదస్సులు నిర్వహిస్తా మన్నారు.

నంద్యాల ఐ.ఎమ్.ఏ. మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి.నంద్యాల ఐ.ఎమ్.ఏ. మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ పెసల సునీత.నంద్యాల ఐ ఎమ్ ఏ. మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ శైలజ.

# నేరరహిత సమాజమే ధ్యేయంగా అధికారులు, సిబ్బంది సమిష్టి కృషి చేయాలి జిల్లా ఎస్పీ.రావుల గిరిధర్, ఐపీఎస్.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



డయల్ 100 సిబ్బంది గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకోవాలి.పోలీస్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలి.ప్రతి ఒక్క రికార్డును క్రమం తప్పకుండా ప్రతిరోజు నవీకరించాలి.పోలీస్టేషన్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలి.జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్సైలు, సీఐలు, డీఎస్పీలతో సమగ్ర సమీక్ష ం లోపాలపై స్పష్టమైన దిశానిర్దేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ.నేరరహిత సమాజమే ధ్యేయంగా పోలీసు అధికారులు, సిబ్బంది సమిష్టిగా విధులు నిర్వహించి ప్రజలకు సత్వర న్యాయంనేరాలపై కఠిన చర్యలు తీసుకోవడం మాత్రమే కాదు, ముందు నుంచే వాటిని అరికట్టే విధానాలపై దృష్టి పెట్టాలి. సమయానుసారంగా స్పందించే పోలీస్ శాఖనే ప్రజలు గౌరవిస్తారు. అందరూ జట్టు భావనతో పనిచేసి జిల్లా శాంతి భద్రతలను కాపాడాలని ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్. అన్నారు. గురువారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించి ఆయా పోలీస్ స్టేషన్లలో నమోదు అయిన గ్రేవ్ కేసులను పరిశీలించారు, ఆయా కేసులలో విచారణలో అధికారులు సేకరిస్తున్న ఆధారాలను పరిశీలించారు. యాక్సిడెంట్ కేసులలో పోలీస్ అధికారులు ఎలాంటి విచారణ కొనసాగిస్తున్నారో పరిశీలించి పోలీస్టేషన్లలో మిస్సింగ్ కేసులు, దొంగతనం కేసుల ఇన్వెస్టిగేషన్లో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు గ్రామస్థాయిలో సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకుని విపిఓ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. గ్రామాలలో ఎలాంటి సమస్యలు తలెత్తిన తమకు సమాచారం అందే విధంగా సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలన్నారు. మండల పరిధిలో ఎలాంటి ఆసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా పర్యవేక్షించాలని తెలిపారు. సిబ్బందికి క్రమశిక్షణ తప్పనిసరి అని, విధులలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని తెలిపారు. పోలీస్టేషన్లో రిసెప్షన్ మరియు పోలీస్టేషన్ పరిసరాలను పరిశుభ్రతతో ఉంచుకోవాలని తెలిపారు. పోలీ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ త్వరితగతిన ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించే విధంగా సిబ్బందిని కేటాయించి వారికి పోలీసుల పట్ల నమ్మకాన్ని పెంపొందించే విధంగా చూడాలన్నారు. పోలీస్టేషన్లో ఉండే రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలని ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాలన్నారు. ప్రతి ఒక్క రికార్డును కచ్చితంగా క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా రికార్డుల నిర్వహణ చేపట్టాలని తెలిపారు. కోర్టు డ్యూటీ అధికారి ఎలాంటి ముఖ్యమైన కేసులలోలైన సంబంధిత స్టేషన్ అధికారికి సమాచారం అందించి బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా వ్యవహరించాలన్నారు. పోలీస్టేషన్లో ఎలాంటి అనవసర వాహనాలు లేకుండా దీర్ఘ కాలికంగా పెండింగ్లో ఉన్న కేసులను పూర్తి చేయాలని సూచించారు. డయల్ 100 పోలీస్ సిబ్బంది గ్రామ గ్రామాన సందర్శిస్తూ పోలీసులు ప్రజల కోసం విధులు నిర్వహించాలని అన్నారు. ఎలాంటి అత్యవసర సమయంలో నైన డయల్ 100 ను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ, ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, ఆత్మకూర్ సిఐ, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, డిసిఆర్బి ఎస్సై, తిరుపతిరెడ్డి, వనపర్తి జిల్లాలోని ఎస్సైలు, డీసీఆర్బి, ఐటి కోర్ సిబ్బంది, పోలీసుసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# డ్రైవర్ అన్నలు మీకు నమస్కరించి చెబుతున్నాను ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం ఆడవద్దు.

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



మద్యం సేవించి, ఓవర్ స్పీడ్ తో, నిదుర మబ్బులో వాహనాలు నడపవద్దు:- కలబండి.అంకన్న(మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు). పాములపాడు లోని, సేవా భారతి (వైఆర్డిఎస్) కార్యాలయం దగ్గర ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు-కలబండి.అంకన్న దేశంలోని, ఆంధ్ర,తెలంగాణ, ఇతర రాష్ట్రాలలో వాహనాలు నడిపే డ్రైవర్ అన్నలందరికీనమస్కరించి చెప్తున్నాను ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం మాడవద్దు, మద్యం సేవించి, ఓవర్ స్పీడుతో, నిదుర మబ్బులో ఆ జాగ్రత్తగా వాహనాలు నడపవద్దన్నారు.ఈ సందర్భంగా మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు- కలబండి.అంకన్న మాట్లాడుతూ డ్రైవరన్నలు మీ కష్టాలు మాకు తెలుసు కానీ, మితిమీరిన వేగం, భాధ్యత లేకుండా తాగి నడపడం, నిద్రమత్తులో ఏదో రేసుల్లో పాల్గొనే వాళ్లకు వరల్డ్ కప్పు, గోల్డ్ మెడల్ ఇచ్చేటట్టు మీరు పోటీలు పడి మరీ అతి ఉత్సహంతో, నిర్లక్ష్యంగా డ్రైవ్ చేయడం వలన ముఖ్యంగా మొన్న కర్నూలు లో, ఈరోజు చేవెళ్ళలో అంతకు ముందు నెల్లూరు సంగం దగ్గర కంకర టిప్పర్ యాక్సిడెంట్ లలో, ఎంతోమంది ప్రాణాలు గాలిలో కలిసిపోయి ఎన్ని కుటుంబాలను కకలా వికలం అయిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం ఎస్సై సౌజన్య

**బెజ్జంకి ప్రతినిధి, ఉదయం న్యూస్**

రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలి
సైబర్ నేరాల పట్ల మీరు మీ కుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉండాలి.
గుర్తుతెలియని, అపరిచితుల వ్యక్తులు యొక్క మాటలు నమ్మి మోసపోవద్దు.

బెజ్జంకి మండలం జడ్పిహెచ్ఎస్ రేగులపల్లి, విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్, ఇవిటీజింగ్ పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది మహిళల భద్రతకు ఎల్లవేళలా




అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దని అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. మరియు నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని అవగాహన కల్పించిన

బెజ్జంకి ఎస్సై సౌజన్య సిద్దిపేట షీటీమ్ ఏఎస్ఐ కిషన్, మహిళ కానిస్టేబుళ్లు రజని, మమత, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ.
ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపల్ మహాలక్ష్మి మరియు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి మండలంలో ప్రతి ఇంటింటా స్వదేశీ ఉత్పత్తుల వాడకం ప్రచార కార్యక్రమం

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆత్మనిర్భర్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవియన్ మాధవ్ గారి ఆదేశాలు ప్రకారం, రాష్ట్రవ్యాప్తంగా 5బి11బి2025 వ తేదీ నిర్వహిస్తున్న ఇంటింటా ప్రతి ఇంట స్వదేశీ ఉత్పత్తులు వాడకం అనే ప్రచార కార్యక్రమంలో భాగంగా
నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు అభిరుచి మధు పిలుపు మేరకు కొత్తపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి అగస్త్య శంకర్ గౌడ్ ,సీనియర్ నాయకుడు మల్లెల కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రతి కుటుంబ సభ్యులకు కరపత్రములు ఇచ్చి వారి ద్వారములకు స్టిక్కర్ అంటించడం జరిగింది.
ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి అగస్త్య శంకర్ గౌడ్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఆత్మనిర్భర్ అభియాన్ కార్యక్రమం ద్వారా మన భారత దేశం లో మన భారతీయులు తయారు చేసిన , ఉత్పత్తులు,పండించిన పంటలను మన ఉత్పత్తి మన సంపద అనే నూతన ఒరవడి కి ప్రధాని నరేంద్ర మోదీ గారు శ్రీకారం చుట్టడం జరిగిందని అందులో భాగంగా నేడు కొత్తపల్లి మండల కేంద్రంలో ఇంటింటికి తిరిగి ప్రతిఒక్క కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.విదేశీ ఉత్పత్తుల వాడకం వలన మనదేశ సంపదను ఇతర దేశాలకు దారాదత్తం చెయ్యడంవలన విదేశీయులు సంపన్న దేశాలుగా ఎదిగి మనదేశ ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. అంతే కాకుండా విదేశీ ఉత్పత్తుల వాడకం వలన అనేక వ్యాధికారక రసాయన ప్రభావముల వలన
మన దేశ ప్రజలు ఆరోగ్య ప్రయోజనాలు దెబ్బతినడంతో పాటు అనారోగ్య సమస్యలు వలన ప్రాణ హానితో పాటు ,ఆసుపత్రి పాలు అవ్వడం వలన మనదేశ ప్రజల ఆర్థిక పరిస్థితులు క్షీణించడం తో పాటు పేదరికం లోకి నెట్టబడుతున్నారు,కావున మన సంపద మనమే పొందాలనే సదుద్దేశ్యంతో ప్రధాని నరేంద్ర మోదీ ఆత్మనిర్భర్ అభియాన్ కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల కార్యదర్శి స్వాములు,మండల ఉపాధ్యక్షుడు రాజేష్,మరియు బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ గౌరవ్ దివస్-2025 వేడుకల కార్యక్రమాం

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



జన్ జాతీయ గౌరవ్ దివస్-2025 వేడుకల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వేంపెంట గ్రామ సర్పంచ్- వై.మాణిక్యమ్మ. పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో ఉన్న చెంచు కాలనీలో, సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ శ్రీశైలం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జన్ జాతీయ గౌరవ్ దివస్-2025 వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్- వై.మాణిక్యమ్మ మాట్లాడుతూ జన్ జాతీయ గౌరవ్ దివస్-2025 వేడుకలలో భాగంగా ఈరోజు జాతీయ గౌరవ దివాస్ ను ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు %ఆ% గిరిజన నాయకుడు బిర్సాముండా జన్మదినం మే-15వ తారీఖు కావున, నవంబర్-1వ తారీఖు నుండి 15వ తేదీ వరకు జరుపుకుంటారన్నారు. ప్రధానమంత్రి జన్మాన్ కార్యాచరణలో చెంచు, గిరిజనులు అందరికీ పక్క ఇండ్ల నిర్మాణం, నైపుణ్య వికాసం, విద్యార్థులకు నాణ్యమైన విద్య, అందరికీ పౌష్టికాహారం, అందరికీ ఆరోగ్యం, జీవన నైపుణ్యాల కొరకు స్వయం ఉపాధి శిక్షణలు వంటి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలను చెంచు గిరిజన ప్రాంతాలలో, గిరిజన పాఠశాలల్లో, గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలలో, గిరిజన యూనివర్సిటీలో నిర్వహించి, స్వాతంత్ర సమరయోధుడు బిర్సాముండా గురించి, ఈయన చేసిన స్వాతంత్ర ఉద్యమం గురించి, ఈయన గిరిజనుల అభివృద్ధి కొరకు చేసిన పోరాటం గురించి, అవగాహన కల్పించాలన్నారు. చెంచు గిరిజన లందరికీ స్వాతంత్ర సమరయోధుడు బిర్సాముండా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ ఇంచార్జి కార్యదర్శి ఖాజా హుస్సేన్, సచివాలయ సిబ్బంది మహిళా పోలీస్ శివలక్ష్మి, డిజిటల్ అసిస్టెంట్ ఖాసీం, రైతు భరోసా కేంద్రం సిబ్బంది దేశావత్ లక్ష్మి, శ్రీశైలం సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ సిబ్బంది, చెంచు గిరిజనులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# వేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఉదయం న్యూస్**



తంగళ్ళపల్లి మండల పరిధిలో మొత్తం 11 ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం.
జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.
తంగళ్ళపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో హౌసింగ్ శాఖ నిర్మించిన మోడల్ హౌస్, మండేపల్లి, చింతలపల్లి, రాళ్లపేటలో మొత్తం 11 ఇందిరమ్మ ఇండ్లు పూర్తి కాగా గృహ ప్రవేశాలు గురువారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, కే కే మహేందర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ. సొంత ఇంటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదని, దీనిలో భాగంగా లబ్ధిదారులకు నాలుగు విడతల్లో రూ. 5 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేస్తున్నదని తెలిపారు. ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మిగతా లబ్దిదారులు అందరూ ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని, త్వరితగతిన తమ సొంత ఇంటి కలను పూర్తి చేసుకోవాలని పిలుపు ఇచ్చారు.
ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అధికారులు అందుబాటులో ఉండి నిర్మాణాలు పూర్తి చేసుకునేలా సహకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, వైస్ చైర్మన్ నర్సింగ్, హౌసింగ్ పీడీ శంకర్, మండల ప్రత్యేక అధికారి, డీపీఓ శర్ఫుద్దిన్, తహసిల్దార్ జయంత్, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిది పేదలకు వరం లాంటిది

## బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ నియోజకవర్గం లోని కలసపాడు మండలం రాజుపాలెం గ్రామానికి చెందిన పోకల మల్లికార్జున రెడ్డికి బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రా రెడ్డి చేతుల మీదుగా రూ.35వేల చెక్కును లబ్ధిదారులకు అందజేశారు.. వారు మాట్లాడుతూ.. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సీఎం సహాయ నిధి ఒక వరం లాంటిదని వారన్నారు.. ప్రైవేట్ ఆసుపత్రిలో అనారోగ్య రీత్యా చికిత్స పొందిన వారిని ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.

# అంగరంగ వైభవంగా గంధోత్సవం

## పెద్ద దర్గాలో గంధాన్ని సమర్పించిన పీఠాధిపతి

## గంద మహొత్సవంలో పాల్గొన్న సంగీత ప్రముఖులు ఏఆర్ రెహమాన్

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



దేశంలోనే ప్రసిద్ధ సూఫీ ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రమైన కడప , అమీన్పీర్ పెద్దుదర్గాలో వెలసిన హజరత్ సూఫీ సరమస్త్సాని చల్లాకష్ ఖ్వాజా సయ్యద్షా ఆరీఫుల్లా మొహమ్మద్ మహమ్మదుల్ హుసేనీ చిస్టివుల్ ఖాద్రి ఉరుసు అంగరంగ వైభవంగా మొదలయ్యాయి. అమీన్ పీర్ దర్గా ఉరుసు మహొత్సవం పెద్ద దర్గాలో సూఫీ సర్ మస్త్ సాని చిల్లా కష్ ఆరిఫుల్లా మహమ్మద్ మొహమ్మద్ ఉల్ చిష్తి ఉల్ ఖాదరి వారి గంధ మహొత్సవం బుధవారం వైభవంగా జరిగింది.ఉరుసు లో మొదటి రోజు లో భాగంగా ఉదయం 10 గంటలకు ఫకీర్లు మేళ తాళాలతో దర్గా నుండి బయలుదేరి బాదుల్లా ఖాన్ మకాన్ చేరుకొని అక్కడ ఫతేహ సమర్పించి అన్న ప్రసాదం పంపిణీ జరిగింది. అనంతరం సాయంత్రం మూడు గంటలకు తిరిగి దర్గాకు చేరుకున్నారు. దర్గా పీఠాధిపతి ఆరిపుల్లా హుస్సేనీ గారు మలాంగ్ షా మూడు రోజుల దీక్ష కొరకు గద్ది నషీన్ పై కూర్చోబెట్టినారు. మూడు రోజులు నిద్రాహారాలు మాని తప్పొ బంగిమలు ఉంటూ ఈ దర్గా పూర్వపు గురువుల సూఫీ యోగ తత్వాన్ని ప్రదర్శించారు.రాత్రి 9 గంటలకు గంధ మహొత్సవం ప్రారంభమైంది. పీఠాధిపతి స్వగృహం నుండి గంధకలశం తీసుకొని వచ్చి స్వామివారి మజార్ మీద సమర్పించి ఫతేహా సమర్పించారు. రాత్రి 10 గంటలకు ప్రముఖ ఖవ్వాలి అస్లాం అనీస్ రైస్ చే గొప్ప ఖవ్వాలి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇప్పటికే నగరమంతా విద్యుత్ దీపాలతో ధగ ధగ లాడుతున్నది వచ్చే భక్తుల కోసం పీఠాధిపతి ఆధ్వర్యంలో ఉచిత వసతి భోజన వసతి మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగినదిప్రముఖ సంగీత విద్వాంసుడు ఏఆర్ రెహమాన్ పెద్ద దర్గా ఉరుసు గంధ మహొత్సవంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఫకీర్లు ఇతర దర్గాల పీఠాధిపతులు,ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన భక్తాదులు పాల్గొన్నారు.
..

# కార్తీక పౌర్ణమి వేడుకల్లో బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తెలుగుదేశం పార్టీ నాయకులు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



కార్తీక పౌర్ణమి సందర్భంగా బద్వేల్ మున్సిపాలిటీలోని మడకలవారిపల్లిలో వెలసియున్న శివానంద స్వామి వారిని బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కార్తీకదీపం పెట్టి ఆరాధించి వేద పండితుల వేద మంత్రాల నడుమ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి బద్వేల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగల్ రెడ్డి ఆలయ చైర్మన్ శంకర్ రెడ్డి గోపవరం మండలం ఎంపీపీ కొండయ్య గోపవరం సొసైటీ అధ్యక్షుడు రామానాయుడు అట్లూరు మండలం మండల పార్టీ అధ్యక్షుడు పాపు దీపు మల్లికార్జున రెడ్డి అమర్నాథ్ రెడ్డి ముత్తుకూరు సాంబశివారెడ్డి గూడెం వేణు గోపాల్ లాయర్ శ్రీధర్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కుప్పయ్య రామ సుబ్బారెడ్డి యాదవ సంఘం అధ్యక్షుడు సింగరయ్య వంకెల సుబ్బరాయుడు బి కోడూరు మండలం రామ్మోహన్ రెడ్డి ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తన్నీరు.సత్యనారాయణ రావు కి నిరంజన్ రెడ్డి నివాళులు.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



మాజీ మంత్రి టి.హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు దశదిన కర్మ గురువారం జరిగింది.మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించిన అనంతరం తన్నీరు.హరీష్ రావు కుటుంబసభ్యులను పరమార్శించినారు. నిరంజన్ రెడ్డి వెంట నాగం.తిరుపతిరెడ్డి,లక్ష్మారెడ్డి ఉన్నారు.

# నెరవేరిన మరో హామీ.. మాట నిలుపుకున్న ఎమ్మెల్యే బుడ్డా రాజన్న



**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

JJM పథకం కింద వెలుగోడు పట్టణంలో 100% ఇళ్లకు త్రాగునీటి కుళాయిల ఏర్పాటుకు శ్రీకారంనేడు రూ.7 కోట్ల నిధులతో భూమిపూజ చేసి పనులు ప్రారంభించిన శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి గారు.నిర్ణిత గడువులోగా పనులు పూర్తి చేసి వెలుగోడులో ప్రతి ఇంటికి త్రాగునీటి కుళాయి కనెక్షన్ అందిస్తామని వెల్లడి.ప్రతి గ్రామంలో 100% సీసీ రోడ్ల నిర్మాణం, త్రాగునీటి కుళాయి కనెక్షన్లు ఇవ్వడమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ ధ్యేయం.హర్షం వ్యక్తం చేసిన వెలుగోడు ప్రజలు, మాట నిలుపుకున్న జన నేతకు నీరాజనం పలికిన గ్రామస్థులు.

# అట్టహాసంగా స్పోర్ట్స్ మీట్ ప్రారంభం



**జ్యోతి వెలిగించి ప్రారంభించిన: కలెక్టర్**

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

మానకొండూరు మండలం దేవంపల్లిలోని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో 11వ జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్-2025 అట్టహాసంగా ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జ్యోతి వెలిగించి ఈ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. విద్యార్థుల ప్రతిభ పాఠవాలను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ పాల్గొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. జూన్ 3 పరిధిలోని సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాల పరిధిలోని 12 సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లకు చెందిన బాలురు ఈ పోటీల్లో పాల్గొననున్నారు. 6, 7, 8 తేదీల్లో జరిగే ఈ స్పోర్ట్స్ మీట్లో వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్, హై జంప్, లాంగ్ జంప్ వంటి క్రీడా పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారు.
ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ప్రిన్సిపాల్ జగన్నాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎంపీపీపై అవిశ్వాస తీర్మాసమావేశానికి హాజరు కాని ఎంపీటీసీలు



**పాడేరు ఆర్డిఓ లోకేశ్వర రావు**

**ఉదయం న్యూస్ అల్లూరి (హుకుంపేట/పాడేరు)నవంబర్ 05:**

హుకుంపేట మండల పరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ) పైన తొమ్మిది మంది ఎంపీటీసీలు ఇచ్చిన అవిశ్వాస తీర్మానం విఫలమైంది. అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టడానికి నవంబర్ 5న ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి కోరిన ఎంపీటీసీలు ఎవరూ హాజరుకాకపోవడంతో ఈ తీర్మానం రద్దయింది.అక్టోబర్ 10, 2025న తొమ్మిది మంది ఎంపీటీసీలు ఎంపీపీ పైన అవిశ్వాస తీర్మానం పెట్టడానికి సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్కు నోటీసు ఇచ్చారు. ఈ నోటీసు ఆధారంగా, సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ 2025న నవంబర్ 5న మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్టుగా ఎంపీటీసీలందరికి నోటీసులు జారీ చేశారు. అయితే ఈరోజు జరిగిన ప్రత్యేక సమావేశానికి నోటీసులు అందుకున్న ఏ ఒక్క ఎంపీటీసీ కూడా హాజరు కాలేదు. దీని కారణంగా, అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టబడలేదని ఆర్డిఓ లోకేశ్వర రావు తెలిపారు.

# తిరిగి టీంలోకి రిషబ్ పంత్



దక్షిణాఫ్రికాతో టెస్ట్ జట్టు ప్రకటన

దక్షిణాఫ్రికాతో జరిగే టెస్ట్ సిరీస్ కోసం టీమ్ ఇండియాను ప్రకటించింది. రిషబ్ పంత్ తిరిగి జట్టుకు వైస్ కెప్టెన్‌గా వచ్చాడు. 2025-27 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో భారత్ ఆడుతున్న మూడో టెస్ట్ సిరీస్ ఇది. బుధవారం నాడు ప్రెస్ రిలీజ్ విడుదల చేస్తూ బీసీసీఐ జట్టును ప్రకటించింది. నేషనల్ టీమ్‌తో పాటు, బోర్డు దక్షిణాఫ్రికా 'ఎ'తో 3 వన్డే మ్యాచ్‌ల సిరీస్ కోసం ఇండియా 'ఎ' జట్టును కూడా ప్రకటించింది. దీనికి తిలక్ వర్మ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఇంగ్లాండ్ పర్యటనలో నాల్గో టెస్ట్‌లో పంత్‌కు గాయమైంది, ఇందులో అతని కాలి వేలికి ఫ్రాక్చర్ అయింది. ఆ తర్వాత అతను ఆసియా కప్, వెస్టిండీస్‌తో జరిగిన టెస్ట్ సిరీస్ ఆస్ట్రేలియా పర్యటనలకు దూరమయ్యాడు. 100 రోజులకు పైగా తర్వాత అతను తిరిగి వచ్చాడు.ఆకాష్ దీప్ కూడా జట్టులోకి తిరిగి వచ్చాడు. పంత్ రాకతో ఎన్ జగదీశన్ జట్టు నుంచి బయటకు వెళ్లవలసి వచ్చింది. ఫాస్ట్ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ స్థానంలో ఆకాష్ దీప్ వచ్చాడు.దక్షిణాఫ్రికాతో జరిగే టెస్ట్ కోసం భారత్ జట్టు శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్, వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, సాయి సుదర్శన్, దేవదత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, నితీష్ కుమార్ రెడ్డి, మహ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, ఆకాష్ దీప్.

# హారిస్ రౌఫ్ మూల్యాన్ని చెల్లించుకున్నాడు






సెప్టెంబర్ లో జరిగిన ఆసియా కప్ సమయంలో క్రికెట్ ప్రతిష్టకు భంగం కలిగించినందుకు ఐసీసీ చర్యలు చేపట్టింది. భారత టి20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, పాకిస్తాన్ ఫాస్ట్ బౌలర్ హారిస్ రౌఫ్ లపై ఐసీసీ చర్యలు తీసుకుంది. ఆసియా కప్ టోర్నమెంట్ సమయంలో 4 డీమెరిట్ పాయింట్లు రావడంతో హారిస్ రౌఫ్‌ను 2 వన్డే మ్యాచ్‌ల నుండి సస్పెండ్ చేసినట్లు ప్రకటించింది. పాక్ పేసర్ రౌఫ్ కు భారత్ తో జరిగిన 2 వేర్వేరు ఘటనలకుగాను 30-30 శాతం జరిమానా విధించారు. దీనితో పాటు దక్షిణాఫ్రికాతో మంగళవారం ప్రారంభమైన వన్డే సిరీస్ లో 2 మ్యాచ్ ల నుండి హారిస్ రౌఫ్‌ను నిషేధించారు. నవంబర్ 6న జరిగే రెండో మ్యాచ్ లో కూడా అతను ఆడేందుకు అవకాశం లేదు. హారిస్ రౌఫ్ కు ఈ 2 ఘటనలకు గాను నాలుగు డీమెరిట్ పాయింట్లు వచ్చాయి. వీటిని ఐసీసీ నిబంధనల ప్రకారం 2 సస్పెన్షన్ పాయింట్లుగా మార్చింది. భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ పై మ్యాచ్ ఫీజులో 30 శాతం జరిమానా విధించింది ఐసీసీ. సూర్య సైతం క్రీడల ప్రతిష్టకు భంగం కలిగించినట్లు భావించింది. భారత కెప్టెన్ పహల్గామ్ ఉగ్రదాడి బాధితులకు సంఘీభావం తెలుపుతూ భారత సాయుధ దళాలకు మద్దతు ఇచ్చాడు. జస్ప్రీత్ బుమ్రాపై కూడా ఒక డీమెరిట్ పాయింట్ విధించారు. ఎందుకంటే పాక్‌తో జరిగిన ఫైనల్లో రౌఫ్ ను ఔట్ చేసిన తర్వాత అతను 'విమానం కూలిపోయింది' అని సైగ చేశాడు. సూర్యకుమార్ చేసిన వ్యాఖ్యలపై 30 శాతం జరిమానా విధించింది. ఈ వార్తను మొదట సెప్టెంబర్ 26న పిటిఐ రిపోర్ట్ చేసింది. సెప్టెంబర్ 14న జరిగిన మ్యాచ్ లో విమానం కూలిపోవడాన్ని సూచించే అభ్యంతరకరమైన సంజ్ఞలు చేసినందుకు హారిస్ రౌఫ్ తప్పు చేసినట్లు ఐసీసీ తేల్చింది. రౌఫ్ ఆపరేషన్ సింధూర్ లో భారత సైనిక చర్యను ఎగతాళి చేశాడు. ఈ ఘర్షణలో 6 భారత యుద్ధ విమానాలను కూల్చివేసినట్లు పాకిస్తాన్ చేసిన వాదనకు మద్దతు తెలిపాడు. సెప్టెంబర్ 28న బౌండరీ లైన్ వద్ద ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు భారత అభిమానులను రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తూ, రౌఫ్ అదే సంజ్ఞను మరోసారి చేశాడు. పాకిస్తాన్ బ్యాటర్ సాహిబ్జాదా ఫర్హాన్ కు కూడా ఒక డీమెరిట్ పాయింట్ ఇచ్చారు. భారత ఫాస్ట్ బౌలర్ అర్షదీప్ సింగ్ ను ఎలాంటి జరిమానా లేదా డీమెరిట్ పాయింట్ విధించలేదు. ఫర్హాన్ భారత్ పై హాఫ్ సెంచరీ చేసిన తర్వాత బ్యాట్ తో తుపాకీని కాల్చినట్లు సంజ్ఞ చేస్తూ సంబరాలు చేసుకున్నాడు. సెప్టెంబర్ 14, 2025న 'సూర్యకుమార్ యాదవ్ (భారత్) ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని నిబంధన 2.21 ను ఉల్లంఘించాడు. ఇది క్రీడల ప్రతిష్టకు భంగం కలిగించే ప్రవర్తనకు సంబంధించినది. సూర్య మ్యాచ్ ఫీజులో 30 శాతం జరిమానా విధిస్తున్నాం. 2 డీమెరిట్ పాయింట్లు ఇస్తున్నామని' ఐసీసీ ఒక ప్రకటనలో పేర్కొంది. దీని ప్రకారం 'సాహిబ్జాదా ఫర్హాన్ (పాకిస్తాన్) కూడా ఇదే తప్పిదానికి పాల్పడినట్లు తేలింది. అతనికి ఒక డీమెరిట్ పాయింట్ విధించాం' అని పేర్కొంది. 'హారిస్ రౌఫ్ (పాకిస్తాన్) కూడా ఇదే తప్పిదానికి పాల్పడినట్లు తేలింది. రౌఫ్ మ్యాచ్ ఫీజులో 30 శాతం జరిమానా విధించాం. ఫలితంగా అతనికి 2 డీమెరిట్ పాయింట్లు వచ్చాయని' ఐసీసీ పేర్కొంది. అర్షదీప్ విషయం సోషల్ మీడియా క్లిప్ నకు సంబంధించినది. అతను పాకిస్తాన్ అభిమానులను ఎగతాళి చేస్తూ కనిపించాడు. అయితే ఐసీసీ మ్యాచ్ రిఫరీకి ఇది అభ్యంతరకరంగా అనిపించలేదు. సెప్టెంబర్ 21న భారత్, పాకిస్తాన్ సూపర్ 4 మ్యాచ్ కు సంబంధించినది. సెప్టెంబర్ 28న జరిగిన ఫైనల్ లో చేసిన చర్యలకు విధించిన ఆంక్షలపై ఐసీసీ ఇలా స్పందించింది. 'జస్ప్రీత్ బుమ్రా (భారత్) క్రీడల ప్రతిష్టకు భంగం కలిగించే ప్రవర్తనకు సంబంధించిన నిబంధన 2.21 కింద మోపబడిన ఆరోపణను, ప్రతిపాదిత అధికారిక హెచ్చరికను అంగీకరించాడు. ఫలితంగా అతనికి ఒక డీమెరిట్ పాయింట్ విధించాం' అని తెలిపింది. మునుపటి విచారణ సమయంలో తనను తాను నిర్దోషిగా చెప్పుకున్న రౌఫ్, భారత ప్రేక్షకులకు మళ్లీ అభ్యంతరకరమైన సంజ్ఞలు చేస్తూ కనిపించాడు. 'ఐసీసీ మ్యాచ్ రిఫరీ రిచీ రిచర్డ్సన్ నిర్వహించిన విచారణ తర్వాత హారిస్ రౌఫ్ (పాకిస్తాన్) మళ్లీ నిబంధన 2.21 ను ఉల్లంఘించాడని తేలింది.

# హర్మన్‌ప్రీత్ కు అరుదైన గౌరవం



వరల్డ్?కప్ విన్నింగ్ కెప్టెన్ హర్మన్?ప్రీత్ కౌర్?కు అరుదైన గౌరవం దక్కనుంది. జైపూర్ వ్యాక్స్ మ్యూజియంలో ఆమె మైనపు విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇటీవల భారత మహిళల జట్టుకు వన్డే వరల్డ్?కప్ అందించిన తొలి కెప్టెన్?గా హర్మన్ చరిత్రలోకెక్కింది. దీంతో ఆమె గౌరవార్థం ఈ విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు జైపూర్ వ్యాక్స్ మ్యూజియం వ్యవస్థాపకులు అనూప్ శ్రీవాస్తవ తెలిపారు. టీమ్‌ఇండియా వరల్డ్?కప్ విజయానికి ఈ విగ్రహాన్ని అంకితం ఇవ్వనున్నట్లు శ్రీవాస్తవ పేర్కొన్నారు. 'భారత మహిళల క్రికెట్ జట్టుకు వరల్డ్?కప్ అందించిన కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ మైనపు విగ్రహాన్ని జైపూర్ వ్యాక్స్ మ్యూజియంలో ఏర్పాటు చేయనున్నాం. ఈ విగ్రహాన్ని మహిళల ప్రపంచకప్ విజయానికి అంకితం ఇస్తాం. ఆమె క్రికెట్?కు సేవలు అందించడమే కాదు, ఈ గెలుపుతో మహిళా సాధికారతకు తోడ్పడింది. మేం ప్రముఖ వ్యక్తులను మాత్రమే కాదు, హర్మన్?లా భవిష్యత్? తరానికి స్ఫూర్తినిచ్చే వాళ్ల విగ్రహాలు కూడా పెడతాం. అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఈ విగ్రహాన్ని ఆవిష్కరిస్తుంది' అని శ్రీవాస్తవ తెలిపారు. దీంతో జైపూర్‌లోని నహర్‌గఢ్ కోటలో ఉన్న ఈ మ్యూజియంతో మార్చి 8, 2026న అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు హర్మన్ మైనపు విగ్రహం ఆవిష్కరించనున్నారు. కాగా, ఈ మ్యూజియంలో ఇప్పటికే ఎంఎస్ ధోని, సచిన్ తెందుల్కర్, విరాట్ కోహ్లీ వంటి దిగ్గజ క్రికెటర్ల మైనపు విగ్రహాలు ఉన్నాయి. తాజా విగ్రహంతో, ప్రపంచ కప్ విజేతలు ధోనీ, హర్మన్? ఇద్దరు కెప్టెన్ల విగ్రహాలు ఉండనున్నాయి. వీటితోపాటు ఇదే మ్యూజియం కల్పనా చావ్లా, సైనా నెహ్వాల్, మదర్ థెరిసా, రాజమాత గాయత్రి దేవి, హాది రాణి వంటి మహిళా విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఇక ఈ లిస్ట్?లో హర్మన్‌ప్రీత్ కౌర్ చేరనుంది.

## రంజీ ట్రోఫీలో వైభవ్ సూర్యవంశీకి చేదు అనుభవం



రంజీ ట్రోఫీ 2025-26లో బీహార్ తరఫున ఆడుతున్న కేవలం 14 ఏళ్ల యువ బ్యాట్స్‌మెన్ వైభవ్ సూర్యవంశీ తుఫాన్ ఇన్నింగ్స్‌తో ఒక్కసారిగా దేశ దృష్టిని ఆకర్షించాడు. మేఘాలయతో జరిగిన మ్యాచ్‌లో రెడ్ బాల్ (టెస్ట్ ఫార్మాట్) క్రికెట్‌ను తలదన్నేలా టీ20 స్టైల్‌లో బ్యాటింగ్ చేసిన వైభవ్, కేవలం 67 బంతుల్లో 97 పరుగులు చేసి సంచలనం సృష్టించాడు. అయితే, ఈ అద్భుతమైన ప్రదర్శన చేసినప్పటికీ, ఫస్ట్‌క్లాస్ క్రికెట్ చరిత్రలో అత్యంత పిన్న వయస్కుడైన సెంచరీ రికార్డును నెలకొల్పే సువర్ణావకాశాన్ని కేవలం 7 పరుగుల తేడాతో కోల్పోయి నిరాశ చెందాడు. బీహార్‌కు చెందిన 14 ఏళ్ల యువ బ్యాట్స్‌మెన్ వైభవ్ సూర్యవంశీ, మేఘాలయతో జరిగిన రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో సంచలనాత్మక ఇన్నింగ్స్ ఆడాడు. వర్షం కారణంగా ఆలస్యమైన ఈ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ కేవలం 67 బంతులు ఎదుర్కొని 97 పరుగుల విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. ఇందులో 9 ఫోర్లు, 4 సిక్సర్లు ఉన్నాయి. ఫోర్లు, సిక్సర్ల ద్వారానే ఆయన 60 పరుగులు సాధించాడు. ఈ మ్యాచ్‌లో గనుక వైభవ్ సెంచరీ పూర్తి చేసి ఉంటే, ఫస్ట్‌క్లాస్ క్రికెట్ చరిత్రలో సెంచరీ సాధించిన అత్యంత పిన్న వయస్కుడైన భారత క్రికెటర్‌గా నిలిచి ఉండేవాడు. కేవలం 7 పరుగుల తేడాతో ఈ చారిత్రక రికార్డును సాధించే అవకాశాన్ని కోల్పోయాడు. పాట్నా గ్రౌండ్‌లో జరిగిన ఈ రంజీ మ్యాచ్‌పై భారీగా వర్ష ప్రభావం పడింది. నాలుగు రోజుల్లో మొదటి ఇన్నింగ్స్ కూడా పూర్తి కాలేదు. మేఘాలయ తమ తొలి ఇన్నింగ్స్‌ను 408 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. మొత్తం 166 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యమైంది. దీనికి సమాధానంగా బ్యాటింగ్‌కు దిగిన బీహార్, కేవలం 25 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 156 పరుగులు చేసింది. ఇందులో వైభవ్ సూర్యవంశీ చేసిన 97 పరుగులు ఉన్నాయి.




## సమష్టి ప్రదర్శనతోనే చిరస్మరణీయ విజయం

### మహిళల విజయంపై ఐసీసీ ఛైర్మన్ జై షా




మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో టీమిండియా విజేతగా నిలిచింది. అద్వితీయమైన ప్రదర్శనతో అర్ధశతాబ్దపు కలను సాకారం చేసుకుంది. 2005, 2017 ఫైనల్లో తృటిలో టైటిల్ చేజారగా.. ఈసారి మాత్రం భారత మహిళల జట్టు ఏ తప్పు చేయలేదు. ఒత్తిడిని చిరునవ్వుతో ఛేదిస్తూ తొలిసారి ఫైనల్ చేరిన సౌతాఫ్రికాను మట్టికరిపించింది. 1983 ప్రపంచకప్‌లో కపిల్ సేన సాధించిన విజయం భారత క్రికెట్ గతిని మార్చినట్టే.. హర్మన్ సేన సాధించిన తాజా విజయం మహిళల క్రికెట్‌ను మరో మెట్టెక్కించనుంది. ఫైనల్లో షెఫాలీ వర్మ, దీప్తి శర్మ ఆల్‌రౌండ్ షోతో పాటు అమన్‌జోత్ కౌర్ మ్యాచ్ విన్నింగ్ క్యాచ్ టీమిండియాకు చిరస్మరణీయ విజయాన్నందించాయి. తెలుగు తేజం శ్రీచరణి టోర్నీ ఆసాంతం అద్భుత ప్రదర్శన కనబర్చగా.. ఓపెనర్లు స్మృతి మంధాన, ప్రతీకా రావల్‌తో బ్యాట్‌తో సత్తా చాటారు. ఈ విజయం నేపథ్యంలో భారత మహిళా క్రికెటర్లపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది. తాజాగా భారత మహిళల విజయంపై స్పందించిన ఐసీసీ ఛైర్మన్ జై షా.. సమష్టి ప్రదర్శనతోనే ఈ చిరస్మరణీయ విజయం దక్కిందని చెప్పాడు. 'నాకు మహిళల క్రికెట్ అంటే చాలా ఇష్టం. భారత మహిళల జట్టు ఐసీసీ ట్రోఫీని నెగ్గడం సంతోషంగా ఉంది. ఇలాంటి విజయం, మహిళల క్రికెట్ అభివృద్ధి కావడం వంటి పరిణామాలన్నీ మన కళ్ల ముందే కార్యరూపం దాల్చాయి. అందుకోసం ప్రత్యక్షంగా, తెర వెనుక పనిచేస్తోన్న కష్టానికి ఇదే నిదర్శనం.'అని జైషా పేర్కొన్నాడు.

# ఎందుకు పక్కన పెట్టామో అర్షదీప్ సింగ్‌కు అర్థమైంది

## టీమిండియా బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్



ఆస్ట్రేలియాతో తొలి రెండు టీ20లకు అర్షదీప్ సింగ్‌ను ఎందుకు పక్కనపెట్టామో అతనికి అర్థమైందని టీమిండియా బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ తెలిపాడు. టీ20 ప్రపంచకప్ 2026 కాంబినేషన్ కోసం ప్రయోగాలు చేస్తున్నామని, ఈ క్రమంలోనే అతనికి అవకాశం దక్కలేదని వివరణ ఇచ్చాడు. ఈ విషయాన్ని అర్షదీప్ సింగ్ అర్థం చేసుకున్నాడని చెప్పాడు. మూడో టీ20లో రీఎంట్రీ ఇచ్చిన అర్షదీప్ సింగ్ మూడు వికెట్లతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. గురువారం గోల్డ్ కోస్ట్ వేదికగా నాలుగో టీ20 జరగనున్న నేపథ్యంలో మోర్నీ మోర్కెల్ బుధవారం మీడియాతో మాట్లాడాడు. ఈ సందర్భంగా అర్షదీప్ సింగ్‌ను పక్కనపెట్టడంపై క్లారిటీ ఇచ్చాడు. 'అర్షదీప్ సింగ్ చాలా అనుభవం కలిగిన బౌలర్. మా ప్రయోగాల గురించి అతను పూర్తిగా అర్థం చేసుకున్నాడు. అతను ఒక ప్రపంచ స్థాయి బౌలర్. పవర్ ప్లేలో అత్యధిక వికెట్లు తీసే బౌలర్. జట్టుకు అతని విలువ ఏంటో మాకు తెలుసు. అయితే ఈ పర్యటనలో మేం వివిధ కాంబినేషన్లను ప్రయత్నించాం. జట్టు ఎంపిక టీమ్‌మేనేజ్‌మెంట్‌తో పాటు ఆటగాళ్లకు సవాలే. టీ20 ప్రపంచకప్ 2026 ముంగిట విభిన్నమైన కాంబినేషన్స్‌ను ప్రయత్నించాలనుకుంటున్నాం. దీంతో ఆటగాళ్లు తమకు అవకాశం రాలేదని నిరాశకు గురవ్వడం సహజమే. కానీ, మేనేజ్‌మెంట్ మరోలా ఆలోచిస్తుంది. ఆటగాళ్లను ఇంకా శ్రమించేలా ప్రోత్సహిస్తాం. ఎప్పుడూ అవకాశం వచ్చినా అత్యుత్తమ ఆటతీరు కనబర్చేలా సన్నద్ధం చేస్తాం. వచ్చే పొట్టి కప్‌లోగా చాలా తక్కువ మ్యాచ్‌లనే ఆడాల్సి ఉంటుంది. ఒత్తిడి సమయాల్లో ఆటగాళ్లు ఎలా రాణిస్తారనేది పరీక్షించాం. వారి సత్తాపై మాకు ఎలాంటి సందేహం లేదు. మ్యాచ్‌లను ఎలా గెలవాలనే దానిపైనే వర్కౌట్ చేస్తున్నాం.'అని మోర్నీ మోర్కెల్ వెల్లడించాడు. నితీష్ కుమార్ రెడ్డి గాయం నుంచి పూర్తిగా కోలుకున్నాడని, నాలుగో టీ20లో బరిలోకి దిగుతాడని మోర్కెల్ తెలిపాడు.

# డేవిడ్ బెకమ్‌కు అరుదైన గౌరవం

ఇంగ్లండ్ ఫుట్‌బాల్ దిగ్గజం డేవిడ్ బెకమ్‌కు అరుదైన గౌరవం దక్కింది. ఇంగ్లండ్ అత్యున్నత పురస్కారమైన నైట్‌హుడ్(సర్) హోదా లభించింది. ఇంగ్లండ్ కింగ్ చార్లెస్ 3 చేతుల మీదుగా మంగళవారం డేవిడ్ బెకమ్ ఈ అరుదైన గౌరవాన్ని స్వీకరించారు. విండర్స్ క్యాజిల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కింగ్ చార్లెస్-3 కత్తి అంచుతో డేవిడ్ బెకమ్ భుజాలను టచ్ చేశారు. దాంతో బెకమ్ మోకాళ్లపై కూర్చొని ఈ గౌరవాన్ని అందుకున్నారు. బెకమ్ గోల్ చేసిన అనంతరం ఇలానే మోకాళ్లపై కూర్చొని సంబరాలు చేసుకునేవారు. అదే సెలెబ్రేషన్‌ను రిపీట్ చేశారు. ఈ అరుదైన గౌరవంతో ఇక నుంచి డేవిడ్ బెకమ్‌ను సర్ బెకమ్ అని పిలుస్తారు. ఇంగ్లండ్ దేశ అత్యున్నత పురస్కారాన్ని అందుకోవడంపై బెకమ్ సంతోషం వ్యక్తం చేశారు. 'నిస్సందేహంగా ఇది నాకు అత్యంత గర్వకారణమైన క్షణం. నా కెరీర్‌లో నేను ఆశించిన ఫలితాన్ని అందుకున్నాను. అందుకు నేను అదృష్టంతుడిని. అయితే నైట్ హుడ్ వంటి గౌరవాన్ని అందుకుంటానని నేను కలలో కూడా అనుకోలేదు. ఈ గౌరవం దక్కడం నిజంగా అద్భుతమే.'అని బెకమ్ ఉప్పొంగిపోయారు. 50 ఏళ్ల బెకమ్ ఫుట్‌బాల్‌లో దేశం తరఫున రాణించడంతో పాటు స్వచ్ఛంద కార్యక్రమాలతో చేసిన సేవలకు గుర్తింపుగా ఈ విశిష్ట పురస్కారం దక్కింది. ఆయన గత రెండు దశాబ్దాలుగా ఐక్యరాజ్య సమితితో కలిసి యూఎన్ఎస్ చిల్డ్రన్స్ ఫండ్ కోసం పనిచేస్తున్నారు. ముఖ్యంగా మలేరియా నిర్మూలనకు కృషి చేశారు. 2012లో లండర్ ఒలింపిక్స్ నిర్వహణ హక్కులను దక్కించుకోవడంలోనూ బెకమ్ కీలక పాత్ర పోషించారు. మూడు వేర్వేరు ప్రపంచకప్‌ల్లో గోల్ చేసిన ఏకైక ఇంగ్లీష్ సాకర్ ఆటగాడిగా బెకమ్ రికార్డ్ సాధించాడు. 1999లో మాంచెస్టర్ యునైటెడ్ జట్టు సాధించిన ప్రిమియర్ లీగ్, ఎఫ్ఏ కప్, ఛాంపియన్స్ లీగ్ విజయాల్లో బెకమ్ కీలక సభ్యుడిగా ఉన్నాడు. ఇంగ్లండ్ ఫుట్‌బాల్ టీమ్ తరఫున 115 మ్యాచ్‌లు ఆడిన బెకమ్.. 59 మ్యాచ్‌లకు సారథ్యం వహించాడు. ఇంగ్లండ్ ఫుట్‌బాల్ ప్లేయర్స్ ఆల్‌టైమ్ లిస్ట్‌లో బెకమ్ మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. 2003లో మాంచెస్టర్ యునైటెడ్ జట్టు నుంచి తప్పుకున్న తర్వాత రియల్ మాడ్రిడ్, లాస్ ఏంజిల్స్ గెలాక్సీ, పారిస్ సెయింట్-జర్మైన్ జట్లకు ఆడాడు. ప్రస్తుతం మేజర్ లీగ్ సాకర్ జట్టు ఇంటర్ మయామికి కో ఓనర్‌గా వ్యవహరిస్తున్నారు 1998 ప్రపంచకప్ బెకమ్ కెరీర్‌లో ఓ పీడ కలగా మిగిలింది. ఈ టోర్నీలో అర్జెంటీనా ప్లేయర్ డియోగో సిమోన్‌ను బెకమ్ ఉద్దేశపూర్వకంగా తన్నాడని ఆయనను మైదానం నుంచి బయటకు పంపేసారు. ఆ టోర్నీలో ఇంగ్లండ్ ఓటమిపాలైంది.

## అభిషేక్, గిల్‌పై యువరాజ్ సింగ్ ఫైర్



భిషేక్ శర్మ, శుభ్‌మాన్ గిల్ భారత క్రికెట్ భవిష్యత్తుగా మారిపోయారు. ఈ ఇద్దరు ఆటగాళ్లకు చాలా సారూప్యతలు ఉన్నాయి. ఒకటి వీరిద్దరు చిన్ననాటి స్నేహితులు కాగా, దాదాపు 13-14 సంవత్సరాల వయస్సు నుంచే కలిసి క్రికెట్ ఆడుతున్నారు. స్నేహితులుగా ఉండటమే కాదు, ఇద్దరు ఒకే గురువు దగ్గర చిట్కాలు నేర్చుకున్నారు. వీరి గురువు యువరాజ్ సింగ్. అయితే, తాజాగా వీరికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నాయి. ఆస్ట్రేలియా నుంచి వచ్చిన తన ఇద్దరు శిష్యుల ఫొటోలను చూసిన యువరాజ్ సింగ్ కోపంగా ఉన్నాడు. భారత జట్టు ప్రస్తుతం టీ20 సిరీస్ కోసం ఆస్ట్రేలియాలో పర్యటిస్తోంది. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ప్రస్తుతం 1-1తో సమంగా ఉంది. నాల్గవ టీ20 నవంబర్ 6న గోల్డ్ కోస్ట్‌లో జరగనుంది. కానీ దానికి ముందు, అభిషేక్, శుభ్‌మాన్ సముద్రాన్ని ఆస్వాదించడానికి గోల్డ్ కోస్ట్‌కు వెళ్లారు. వారు బీచ్‌లో సరదాగా గడపడమే కాకుండా సముద్రంలోకి చొక్కా లేకుండా కూడా వెళ్లారు. అభిషేక్ శర్మ శుభ్‌మాన్ గిల్‌తో బీచ్‌లో సరదాగా గడిపిన ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసినప్పుడు, యువరాజ్ సింగ్ కోపంగా ఉన్నాడు. అభిషేక్ పోస్ట్‌పై వ్యాఖ్యానిస్తూ, అతను పంజాబీలో "జుటి లావన్ దోనా దే" అని రాసుకొచ్చాడు. అంటే, "నేను మీ ఇద్దరినీ నా బూట్లతో కొడతాను" అంటూ ఫైర్ అయ్యాడు. యువరాజ్ సింగ్ తన శిష్యులను సరదాగా షూలతో కొడతానంటూ కామెంట్ చేశాడు.

# చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**శ్రీకాకుళం విమెన్స్ కాలేజీలో అదనపు గదులకు ప్రారంభం**

**విద్యార్థులతో ముచ్చటించిన కేంద్రమంత్రి రామ్మోహన్**



**శ్రీకాకుళం:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఆకాంక్షించారు. అందుకు వారికి తన సహకారం ఉంటుందని అన్నారు. బుధవారం శ్రీకాకుళం పట్టణంలో ఉమెన్స్ కళాశాలలో అదనపు భవనాల ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా కళాశాలలో తన తల్లి కూడా చదివారని తెలిపారు. స్టేట్‌లో అధికంగా ఈ మహిళా కళాశాలలో విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. రూ. 99 లక్షలతో 5 అదనపు తరగతి గదులు నిర్మించామని తెలిపారు. పిల్లల మైండ్ అభివృద్ధి చెందాలంటే అందరూ ఆటలు ఆడాలని కేంద్రమంత్రి అన్నారు. కళాశాల అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయసహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. పిల్లల నుంచి కోరుకునేది ఒక్కటే అని.. యూత్ అంతా రాణించాలని ఆకాంక్షించారు. పిల్లలంతా పెద్ద పెద్ద లక్ష్యంతో ముందుకు వెళ్లాలని అన్నారు. పిల్లలంతా చదువు సమయంలో చదువు పైనే దృష్టి పెట్టాలని సూచించారు. వేదిక ఎదురుగా విద్యార్థులతో కలిసి నేలపైన కూర్చుని మరీ కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ముచ్చటించారు. అనంతరం కల్లేపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కేంద్రమంత్రి ప్రారంభించారు. కోతకు గురైన పెద్ద గనగళ్లవానిపేట వద్ద సముద్ర తీరాన్ని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పరిశీలించారు.

# ఖరీఫ్‌లో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

**రూ.12,200 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలుకు సిద్ధం**

**పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి**



అమరావతి: ఈసారి ఖరీఫ్ మాసానికి 51 లక్షల మెట్రిక్ టన్నుల మేర ధాన్యం కొనేందుకు సిద్ధం అయ్యామని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. అంటే రూ.12,200 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలుకు సిద్ధం అయినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమైన సంస్కరణ చేశామని.. రాష్ట్ర పౌరసరఫరాల శాఖలో రైతులను ఆదుకోవాలని నిర్ణయించామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. అనేక సందర్భాల్లో ఏ విధంగా దళారులను ప్రోత్సహించినా పరిస్థితులను మార్చేందుకు కృషి చేశామన్నారు. రైతులతో మాట్లాడి ఈ పరిస్థితుల్లో మార్పులు తెచ్చేందుకు ప్రయత్నించామని చెప్పారు. తేమ శాతంలో పారదర్శకత లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడేవారన్నారు. స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్‌ను.. 6 కోట్ల గోతాలను కూడా సిద్ధం చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం కొన్ని సందర్భాలలో 6 నెలలు నుంచి 9 నెలల వరకు బకాయిలు ఇవ్వలేదని గుర్తుచేశారు. దాదాపు రూ.1670 కోట్ల బకాయిలు గత ప్రభుత్వం వదిలి వెళ్ళిందని విమర్శించారు. దాదాపు 87 శాతం ధాన్యం కొనుగోలు డబ్బులు 48 గంటల్లో ఇచ్చామని తెలిపారు. ఈ సారి 24 గంటల్లోనే పేమెంట్ చేసేలా ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఉదయం, 12 గంటలకు, 2 గంటలకు, 4 గంటలకు, 7 గంటలకు ధాన్యం అమ్మినా రోజు వారికి పేమెంట్ చేస్తున్నామని.. అంటే కేవలం 2 గంటల్లోనే డబ్బు చెల్లిస్తామన్నారు. సెలవు రోజుల్లో మాత్రం తదుపరి రోజు చెల్లిస్తామని మంత్రి చెప్పారు. మాయిశ్చర్ రీడింగ్ విషయంలో బ్లూ టూత్ ద్వారా లెక్కించేలా చర్యలు తీసుకుంటామన్నారు. వాట్సప్ ద్వారా ధాన్యం కొనుగోలుకు అవకాశం ఇస్తున్నామని... ఈ సీజన్‌లో రైతులు ఇప్పటికే ఈ సౌలభ్యాన్ని వాడుతున్నారని మంత్రి తెలిపారు. నవంబర్‌లో 11 లక్షలు, డిసెంబర్‌లో 25 లక్షలు, జనవరిలో 8 లక్షలు, ఫిబ్రవరిలో 3 లక్షలు, మార్చిలో మరో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు సిద్ధం అవుతున్నట్లు వెల్లడించారు. జనవరి నుంచి జిల్లా హెడ్ క్వార్టర్‌లలో గోధుమ కేజీ 18 రూపాయలకు అందించాలని చూస్తున్నట్లు తెలిపారు. దీపం 2 పథకం విషయంలో నవంబర్ 30 వరకు 3వ విడత కొనసాగుతుందని స్పష్టం చేశారు. మొంథా తుఫాను బాధితులకు పౌరసరఫరాల శాఖ నిత్యావసరాలు అందించిందన్నారు. ఇప్పటికే స్మార్ట్ కార్డులు 92 శాతం పంపిణీ పూర్తి అయిందని అన్నారు. నెలాఖరున మిగిలిన కార్డులు వెనక్కి తీసుకుని... మనమిత్ర యాప్ ద్వారా కోరిన వారికి పరిశీలించి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కౌలు రైతులకు 50 వేలు టారపాలిన్‌లు ఉచితంగా అందిస్తామని మంత్రి అన్నారు. చాలా జిల్లాల్లో ఈ క్రాప్ పూర్తి అయిందని.. అసలు గతంలో వారు ఎంతమంది దగ్గర నుంచి కొనుగోలు చేశారో ఆ పార్టీ నేత చెప్పాలని డిమాండ్ చేశారు. 39 లక్షల 51 వేల ఎకరాలు ధాన్యం కొనుగోలు ఈ క్రాప్ కింద నమోదు అయినట్లు తెలిపారు. 85 లక్షల మెట్రిక్ టన్నులు క్రాప్ వస్తుందని భావిస్తున్నామన్నారు. పంట నష్టం నమోదు చేసి అందించినప్పుడు ధాన్యం కొనుగోలు చేయరని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నూటికి నూరు శాతం ఈ క్రాప్‌లో నమోదు అయిన ధాన్యాన్ని కొనుగోలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. తమవి కాని ఆస్తులు రేషన్ కార్డు జారీలో చూపిస్తున్న మాట నిజమే అని అదంతా లెగసీ వల్ల వచ్చిందని.. దీనిపై ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

కందిపప్పు విషయంలో ప్రైస్ ఇంటర్వెన్షన్ అవసరం లేదని భావిస్తున్నామన్నారు. గోధుమ 1 కేజీ కుటుంబానికి ఇచ్చే ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పీడీఎస్ రైస్ విషయంలో 5 నిముషాల్లో నిర్ధారణ చేసి సీజ్ చేసే అవకాశం ఉంటుందని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

# తెలుగు రాష్ట్రాల్లో కార్తీక పౌర్ణమి సందడి

**సముద్రతీరాలు, నదీతీరాల్లో పుణ్యస్నానాలు**

**ఆలయాల్లో శైవరాధన..కార్తీక దీపాల వెలిగింపు**





హైదరాబాద్/విజయవాడ: తెలుగు రాష్ట్రాల్లో కార్తీకపౌర్ణమిని ఘనంగా జరుపుకున్నారు. వేకువ జామునే సముద్ర, నదీస్నానాలు ఆచరించారు. దగ్గరలోని ఆలయాలకు వెళ్లి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేపట్టారు. గోదావరి, కృష్ణానదుల్లో స్నానం చేయడంతో పాటు, తీరప్రాంతాల్లో ఆలయాల్లో సందడి నెలకొంది. ఇకపోతే శివాలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, దీపారాధనలు జరిగాయి. ముఖ్యంగా ఉసిరి చెట్టు కింద దీపారాధన చేసి, అరటి డొప్పలలో దీపాలు వెలిగించి నదిలో వదిలారు. భక్తులు దానధర్మాలు, నదీ స్నానాలు చేసారు. శ్రీశైలంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా మల్లన్న దర్శనానికి భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుండే పాతాళగంగలో పుణ్య స్థానాలు ఆచరించి స్వామిఅమ్మవార్ల దర్శనార్థం క్యూలైన్లలో బారులు తీరారు. స్వామిఅమ్మవార్ల దర్శనానికి 4 గంటల సమయం, ప్రత్యేక దర్శాన్నికి 2 గంటల సమయం పట్టింది. కార్తీక పౌర్ణమి సందర్భంగా శైవక్షేత్రాలకు పోటెత్తిన భక్తులు.. ఆలయాల్లో దీపాలు వెలిగించి, పూజలు, అభిషేకాలు చేసారు. వరంగల్ వేయిస్తంబాల దేవాలయం, కాళేశ్వర ముక్తీశ్వర ఆలయం, రామప్ప దేవాలయం, కురవి వీరభద్రస్వామి, పాలకుర్తి సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయాల్లో భక్తుల రద్దీ కొనసాగింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు జరిగాయి. యాదాద్రి లక్ష్మీనరసింహుడి క్షేత్రంలో భక్తుల రద్దీ కనిపించింది. స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని భక్తులతో శైవ క్షేత్రాలు కిటకిటలాడాయి. శివనామస్మరణంతో శివాలయాలు మారుమోగాయి. తెల్లవారుజాము నుండే అలయాలకు చేరుకొని కార్తీక దీపాలు వెలిగించి, భక్తులు ప్రత్యేక అభిషేకాలు చేసారు. మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. శైవ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు.. బొంతపల్లి వీరభద్ర స్వామి ఆలయంలో స్వామివారి దర్శనానికి బారులు తీరారు. బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి, ఝూరాసంగం కేతకి సంగమేశ్వర, సంగారెడ్డి సోమేశ్వర ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. కార్తీక పౌర్ణమి సందర్భంగా భద్రాచలం వద్ద గోదావరి నదిలో భక్తుల పుణ్య స్నానాలు ఆచరించారు. కార్తీక దీపాలు వెలిగించి పూజలు చేసారు. మణుగూరు సబ్ డివిజన్ వ్యాప్తంగా కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులతో శివాలయాలు కిటకిట లాడాయి. తెల్లవారుజాము నుంచి భక్తులు కార్తీక దీపాలు వెలిగించి, పూజలు చేస్తున్నారు. ధర్మపురి,బాసర, కాళేశ్వరంల వద్ద గోదావరి స్నానాలకు భక్తుల రద్దీ పెరిగింది. అనంతరం ఆలాయాల్లో దీపారాధాన చేపట్టారు.

# అభినందనలు కాదు.. ప్రోత్సాహం అందించండి !

మనదేశంలో క్రీడల్లో గెలిచాకనే అభినందనలు, ప్రశంసలు వెల్లువెత్తుతాయి. కానీ ఆడుకోవడానికి పాఠశాల స్థాయిలో లేదా కాలేజీ స్థాయిలో ప్రోత్సాహం మాత్రం అంతంత మాత్రమే. ఏ ప్రభుత్వం వచ్చినా క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యం అంటుందే తప్ప..ఆచరించి చూపడం లేదు. ఈ విధానం మారలి. క్రీడలకు ప్రత్యేక పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేయాలి. ఆర్థికంగా వారికి అండగా నిలవాలి. క్రీడ ఏదైనా నేర్చుకునేం దుకు అవసరమైన వసతులు కల్పించాలి. అప్పుడే భారత్ ప్రపంచస్థాయిలో సగర్వంగా నిలబడగలుగు తుంది. క్రీడాకరులు అందుకు సిద్ధంగా ఉన్నారు. ఇటీవలి మహిళా క్రికెట్ కప్ విజేతల ప్రయాణమే ఇందుకు ఉదాహరణ. ఇందులో ఆడిన వారంతా దేశం కోసం చెమటోడ్చారు. తాము పడ్డ కష్టాన్ని మరచిపోయి, దేశ కీర్తిపతాకను రెపరెపలాడించారు. ఈ క్రమంలో ఐదు దశాబ్దాల కలను భారత మహిళలు సాకారం చేశారు. ఆకాశమే హద్దుగా అద్భుత ప్రదర్శనతో హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని అమ్మాయిల జట్టు ప్రపంచకప్ ఛాంపియన్‌గా నిలిచింది. అడ్డంకులన్నీ అధిగమించి, బలమైన దక్షిణాఫ్రికా జట్టును 52 పరుగులతో ఓడించడం ద్వారా భారత క్రికెట్ చరిత్రలో సువర్ణాధ్యాయాన్ని లిఖించింది. దీంతో దేశం గర్వించింది. అయితే దీని వెనక ఒక్కో అమ్మాయి వ్యథాభరిత జీవితం ఉంది. క్రికెట్‌లో తాము రాణించడానికి వ్యక్తిగతం గా ఎంతో శ్రమించారు. ఎన్నో ఆర్థిక ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు. 1973లో మనదేశంలో మహిళా క్రికెట్ సంఘం ఏర్పడిన తర్వాత అంతర్జాతీయ పోటీల్లో భారత మహిళల ప్రస్థానం మొదలైంది. తొలితరం క్రికెటర్లు సొంత బ్యాటు, కిట్టు లేకపోయినా, జనరల్ బోగీల్లో ప్రయాణిస్తూ సొంత డబ్బులపైనో, చందాల పైనో ఆధారపడి దేశం తరపున ఆడారు. ఆ తరువాత స్పాన్సర్లు ముందుకు రావడం, 2005లో బిసిసిఐ పరిధిలోకి రావడం జరిగాయి. 2022లో పురుషుల, మహిళల జట్ల మధ్య వేతన సమానత్వాన్ని, మహిళల ప్రీమియర్ లీగ్‌ను ప్రవేశపెట్టడం,అంతర్జాతీయ క్రికెటర్లతో ఆడే అవకాశం లభించడం, ప్రతిభావంతులైన క్రికెటర్లు వెలుగులోకి రావడం వంటి పరిణామాలతో మహిళల క్రికెట్‌ను ముందుకు తీసుకెళ్లాయి. ఈ క్రమంలో వారు ఎదుర్కొన్న కష్టనష్టాలు అన్నీ దేశం కోసమే అని చెప్పక తప్పదు. తమ వ్యక్తిగత ప్రతిష్ట కోసమో లేదా డబ్బు సంపాదన కోసమో వారు ఆడలేదు. వారు భారత పతకాను ఎగరేయడం వెనక ఉన్న కష్టాలను తెలుసుకుని ప్రోత్సాహనికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నడుం బిగించాలి. అవసరమైతే కేంద్రమే క్రీడలకు సంబంధించి ప్రోత్సాహక కమిటీని ఏర్పాటు చేసి ఇలాంటి కష్టాలను అధిగమించేలా చేయాలి. ఇకపోతే వరుసగా రెండుసార్లు అండర్– 19 అమ్మాయిల జట్టు ప్రపంచకప్ నెగ్గడం, తాజాగా సీనియర్ జట్టు విజయం సాధించడం మహిళా క్రికెట్‌లో ఉజ్వల భవితకు పునాది. ప్రపంచకప్‌లో వరుసగా మూడు పరాజయాలతో డీలాపడిన జట్టులో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంలో అమోల్ మజుందార్ కోచ్‌గా, మెంటార్‌గా అందించిన ప్రోత్సాహం ఆటగాళ్లలో మానసిక దృఢత్వాన్ని తీసుకొచ్చింది. వన్డే ప్రపంచకప్ టైటిల్ కొట్టడం లో ఆటగాళ్ల పాత్ర ఎంత కీలకమో.. తెర వెనుక కోచ్ పాత్ర అంతకుమించి ఉంటుంది. క్రీడాకారిణుల ఫిట్‌నెస్, జట్టు ఎంపిక, కెప్టెన్, ఆటగాళ్లకు దిశా నిర్దేశం, డ్రింక్స్‌బ్రేక్ సమయంలో కెప్టెన్‌కు ఎత్తుగడలను చేరవేయడం.. ఇలా ప్రతి విభాగంలో కోచ్ పాత్ర మరువలేనిది. ఇందుకు నిదర్శనమే వన్డే ప్రపంచకప్‌ను సాధించిన వెంటనే టీమిండియా కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ పరిగెత్తుకొని వెళ్లి ఒక వ్యక్తి కాళ్లకు నమస్క రించి, ఆలింగనం చేసుకొని కన్నీళ్లు పెట్టుకోవడం. అతడు మరోవరో కాదు.. టీమిండియా హెడ్ కోచ్ అమోల్ మజుందార్. క్రికెటర్‌గా 21ఏళ్ల ప్రొఫెషనల్ కెరీర్‌లో ఏనాడూ జాతీయ జట్టుకు ఎంపకవ్వని ఆయన, ఇప్పుడు కోచ్‌గా మహిళా జట్టుకు దిశానిర్దేశం చేస్తున్న తీరు అభినందనీయం. ఈ విజయంలో అతనిదీ ప్రత్యేక పాత్ర అని చెప్పక తప్పదు. మజుందార్ దేశవాళీ క్రికెట్ ఆడే క్రమంలో భారత క్రికెట్ జట్టులో మరో సచిన్ అవుతాడని భావించారు. దేశవాళీ క్రికెట్లో ముంబయి తరపున పరుగుల వరద పారించాడు. 'ది వాల్'గా పేరు తెచ్చుకున్నాడు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో 171 మ్యాచుల్లో 11,167పరుగులు చేశాడు. ఇందులో 30సెంచరీల, 60అర్ధసెంచరీలు ఉన్నాయి. ఇక 113 లిస్ట్–ఎ క్రికెట్ మ్యాచుల్లో 3,286 పరుగులు కొట్టాడు. 3సెంచరీలు, 26అర్ధసెంచరీలు చేశాడు. కానీ ఆయనకు ఒక్కసారి కూడా టీమిండియా తరపున ఆడే అవకాశం దక్కలేదు. అయినా నిరుత్సాహానికి గురికాలేదు. భారత మహిళలజట్టుకు కోచ్‌గా బాధ్యతలు స్వీకరించాక తన పూర్వ వైభవాన్ని రంగరించి క్రీడాకారిణులను మెరికల్లా తీర్చిదిద్దాడు. దీంతో భారత మహిళల జట్టు వన్డే వరల్డ్ కప్ గెలవడంలో కోచ్‌గా కీలక పాత్ర పోషించాడు. భారత జట్టు కప్ గెలవడం వెనుక ఆయన కృషి, పట్టుదల ఎంత ఉందో అర్థం అవుతుంది. భారత జట్టుకు ఆడలేక పోయినప్పటికీ.. కోచ్‌గా తన కలను సాకారం చేసుకుని సంతృప్తిని పొందాడు. డిఫెండింగ్ ఛాంపియన్, అప్పటికే ఓసారి ఓడించిన ఆస్ట్రేలియా సెమీ ఫైనల్స్‌లో 338 రన్స్ చేయడంతో భారత్ ఓడిపోతుందని క్రీడా పండితులు అంచనా వేశారు. ప్రత్యర్థులంతా చుట్టుముడుతున్నా సహచరులు ఒక్కొక్కరు అవుటవుతున్నా అవరోధాల కు ఎదురొడ్డి ఆస్ట్రేలియాపై అజేయంగా 127 పరుగులుచేసి భారత్‌ను విజేతగా నిలపడంలో కీలక పాత్ర జెమిమా రోడ్రిగ్స్‌దే. 'ఐ వుడ్ లైక్ టు థాంక్ జీసస్' అన్న ఆమె మాటలను బట్టి ఆమె దైవబలంతో ముందుకు సాగారని గుర్తించాలి. కడపజిల్లా గ్రామీణ ప్రాంతానికి చెందిన 21 ఏళ్ల నల్లపురెడ్డి శ్రీచరణి లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్‌గా 9 మ్యాచ్‌లు ఆడి, 14 వికెట్లు తీయడం ద్వారా ప్రపంచకప్‌లో నాలుగో స్థానంలో నిలవడం ద్వారా రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చింది. టాప్ ఆర్డర్ బ్యాటర్లుసైతం ఆమె బౌలింగ్‌ను ఎదుర్కోవ డానికి ఆపసోపాలు పడటం ఆమె నైపుణ్యానికి నిదర్శనం. 22 వికెట్లతో మన దేశానికే చెందిన దీప్తిశర్మ మొదటిస్థానాన్ని దక్కించుకుని, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌ను సొంతం చేసుకుంది. అత్యధిక పరుగులు చేసిన క్రీడాకారిణిగా వైస్ కెప్టెన్ స్మృతి మంధాన నిలిచింది. గ్రూప్ దశలో బ్యాటింగ్‌లో స్మృతీ మంధాన, ప్రతీకా రావల్, అమన్‌జోత్, రిచా ఘోష్, బౌలింగ్‌లో దీప్తి శర్మ, క్రాంతిగౌడ్, రేణుకాసింగ్ సత్తా చాటారు. ఫైనల్స్ లో షఫాలీ వర్మ సూపర్ ఇన్నింగ్స్, దీప్తి శర్మ ఆల్‌రౌండ్ షో, హర్మన్ ప్రీత్‌కౌర్ కెప్టెన్సీ ఇలా అందరి సమిష్టి కృషే జగజ్జేతగా నిలిపింది. జట్టులోని చాలామంది దిగువ మధ్యతరగతివారే. శ్రీచరణి తండ్రి రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టులో చిన్న ఉద్యోగి. గ్రామీణ నేపథ్యం నుంచి కెప్టెన్‌గా హర్మన్ ప్రీత్ ఎదిగారు. మూడేళ్ల వయసులోనే తండ్రిని కోల్పోయి, ఆర్థికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొన్న రేణుక, పోలీస్ కానిస్టేబుల్ కుమార్తె క్రాంతిగౌడ్, తన తండ్రి చెక్కిన బ్యాట్‌తో కెరీర్ మొదలు పెట్టిన అమన్‌జోత్ లాంటి వారంతా అనేక కష్టాలను ఎదురొడ్డి నిలిచిన వారే. ఇన్ని కష్టాల మధ్య కుటుంబ సభ్యులు, కోచ్‌లు లేదా ఇంకెవరైనా ప్రోత్సాహంతో రాణిస్తున్నారే తప్ప ప్రభుత్వ తోడ్పాటు, ప్రోత్సాహం కరువవుతున్నాయి. క్రీడలకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటు, క్రీడాకారులు రాణించడానికి కావలసిన ప్రోత్సాహం ప్రభుత్వాల నుంచి రావాలి. వారిని రంగం మీద నిలిపి గెలుపుగుర్రాలుగా మలచాలి.

# డొనాల్డ్ ట్రంప్ పార్టీకి గట్టి షాక్

న్యూయార్క్:అమెరికాలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. అగ్రరాజ్యం అమెరికాలో పలు పదవులకు జరిగిన ఎన్నికల్లో భారతతి సంతతికి చెందిన వ్యక్తులు, డెమోక్రాట్లు తమ హవా కొనసాగించారు. యూఎస్ ఆర్థిక రాజధాని న్యూయార్క్, వర్జీనియాలో జరిగిన తాజా ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థులు, భారత సంతతికి చెందిన వ్యక్తులు విజయం సాధించారు.

న్యూయార్క్ మేయర్ ఎన్నికల్లో భారత సంతతికి చెందిన జోహ్రాన్ మమ్దానీ విజయం సాధించారు. ఈ ఘనత సాధించిన తొలి ముస్లిం, భారత సంతతి, ఆఫ్రికన్ సంతతికి చెందిన తొలి మేయర్‌గా ఆయన రికార్డు సృష్టించారు. 34 ఏండ్ల మమ్దానీ జూన్‌లో జరిగిన డెమోక్రాటిక్ ప్రైమరీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి మేయర్ అభ్యర్థిగా నిలిచారు. తాజాగా జరిగిన మేయర్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ గవర్నర్ ఆండ్రూ క్యూమోపై మమ్దానీ విజయం సాధించారు. ఒక ఉన్నత కుటుంబం నుంచి స్వయం ప్రకటిత ప్రజాస్వామ్య సోషలిస్ట్ అయిన మమ్దానీ భారత సంతతికి చెందిన తల్లిదండ్రులకు ఉగాండాలో జన్మించాడు. ఏడేళ్ల నుంచి అమెరికాలో ఉంటున్నారు. 2018లో సహజ పౌరసత్వం పొందారు. మరోవైపు వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్ రేసులో భారత సంతతికి చెందిన డెమోక్రటిక్ అభ్యర్థిని గజాలా హాష్మీ విజయం సాధించారు. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి జాన్ రీడ్‌పై భారీ మెజారిటీతో గెలుపొందారు. హష్మీ 15వ సెనెటోరియల్ జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వర్జీనియా సెనేట్‌లో పనిచేసిన మొదటి ముస్లిం, తొలి దక్షిణాసియా అమెరికన్ గజాలా. ఇలా న్యూయార్క్ నగర మేయర్ పదవికి జరిగిన ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీకి చెందిన జొహ్రాన్ మమ్‌దానీ గెలిచి చరిత్ర సృష్టించారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎత్తులను చిత్తు చేస్తూ 34 ఏళ్ల జొహ్రాన్ మేయర్ గా విజయం సాధించారు. ఈ పదవి దక్కించుకున్న తొలి భారత–అమెరికన్ ముస్లిం ఈయనే. భారతీయ మూలాలున్న మమ్‌దానీ మరెవరో కాదు.. బాలీవుడ్ ప్రముఖ దర్శకురాలు మీరా నాయర్ కుమారుడే. జొహ్రాన్ మమ్‌దానీ 1991 అక్టోబరులో ఉగాండాలోని కంపాలాలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులిద్దరూ భారత మూలాలున్న వ్యక్తులే కావడం విశేషం. తల్లి మీరా నాయర్ పంజాబీ హిందూ మహిళ. భారత దిగ్గజ దర్శకుల్లో ఆమె ఒకరు. 'సలామ్ బాంబే', 'మాన్‌సూడ్ వెడ్డింగ్' వంటి ప్రముఖ చిత్రాలతో అంతర్జాతీయంగా గుర్తింపు పొందారు. తండ్రి మహ్మద్ మమ్‌దానీ గుజరాతీ ముస్లిం. బాంబేలో జన్మించిన మహ్మద్ మమ్‌దానీ ఆ తర్వాత ఉగాండాకు వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. ఈయన విద్యావేత్త. జొహ్రాన్ మమ్‌దానీకి ఐదేళ్ల వయసు ఉన్నప్పుడు ఆయన కుటుంబం దక్షిణాఫ్రికాలోని కేప్‌టౌన్‌కు మారింది. ఆ తర్వాత రెండేళ్లకే న్యూయార్క్‌కు మకాం మార్చి అక్కడే స్థిరపడింది. సైన్స్, ఆఫ్రికన్ స్టడీస్‌లో జొహ్రాన్ మమ్‌దానీ గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. జొహ్రాన్ మమ్‌దానీ రాజకీయ విజయాల వెనుక తల్లిదండ్రుల పాత్రే ఎక్కువ. ముఖ్యంగా తల్లి మీరా నాయర్ జీవితం నుంచే ఆయన ఎన్నో పాఠాలు నేర్చుకున్నారు. నాలుగు దశాబ్దాల తన సుదీర్ఘ కెరీర్‌లో ఆమె ఎన్నో ఎత్తుపల్లాలు చూశారు. సంప్రదాయ వాద, మూస సిద్ధాంతాలను సవాల్ చేస్తూ ముందుకుసాగారు. తన జీవిత అనుభవాలను ఒక్కగానొక్క కొడుకు జొహ్రాన్‌కు పాఠాలుగా చెప్పారు. 'మన కథలను తర్వాతి తరానికి మనం చెప్పకపోతే ఇంకెవరు చెబుతారు' అనేది ఆమె సిద్ధాంతం. ఆమె చెప్పిన కథలే జొహ్రాన్ రాజకీయ ప్రయాణానికి మూలస్తంభాలుగా నిలిచాయి. అణచివేతకు గళమెత్తాల్సిందే అనే నినాదంతో జొహ్రాన్ రాజకీయాల్లోకి వచ్చారు. 2020లో తొలిసారి న్యూయార్క్ అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఇప్పుడు న్యూయార్క్ నగర మేయర్‌గా విజయం సాధించి మరో చరిత్ర సృష్టించారు. మమ్‌దానీ విజయం అధ్యక్షుడు ట్రంప్ పాలనకు గట్టి ఎదురుదెబ్బగా మారింది. ఈ ఎన్నికల్లో ఆయనను అడ్డుకునేందుకు రిపబ్లికన్ నేతలు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలించ లేదు. రిపబ్లికన్ల విధానాలను తీవ్రంగా వ్యతిరేకించే మమ్‌దానీ.. తన ప్రచారంలో పదునైన విమర్శలతో ఓటర్లను ఆకట్టుకున్నారు. దీంతో ట్రంప్ స్వయంగా రంగంలోకి దిగాల్సి వచ్చింది. మమ్‌దానీ ఎన్నికల్లో గెలిస్తే న్యూయార్క్ సిటీకి ఫెడరల్ సాయం అందదని ఓ దశలో అధ్యక్షుడు హెచ్చరించారు కూడా..! యూదు వ్యతిరేకి అంటూ రిపబ్లికన్లు ఆయనపై తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. వాటన్నింటికి ఎదురొడ్డి నిలిచిన మమ్‌దానీ.. ఓటర్ల దృష్టిని ఆకర్షించడం పైనే ప్రధానంగా దృష్టిపెట్టారు. ఉచితాలు, హామీలతో ప్రచారం చేశారు.



# థ్రిల్లర్ మూవీలో మీనాక్షి చౌదరి

ప్రముఖ నటి మీనాక్షి చౌదరి కొత్త పాత్రకు సంబంధించిన పోస్టర్ విడుదలైంది. నాగచైతన్య హీరోగా 'విరూపాక్ష' దర్శకుడు కార్తీక్ దండు ఓ సినిమా తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో మీనాక్షి చౌదరి హీరోయిన్. సోమవారమే ఈ సినిమాలో ఆమె పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ ను విడుదల చేస్తామని నిర్మాత బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్ తెలిపారు. అయితే చేవెళ్ళ బసు దుర్ఘటనతో దానిని ఈ రోజుకు వాయిదా వేశారు. ఆ ప్రకారంగా మీనాక్షి చౌదరి ఫస్ట్ లుక్ పోస్టర్స్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఇంకా పేరు పెట్టని ఈ మిథికల్ థ్రిల్లర్ మూవీలో దక్ష అనే ఆర్కియాలజీ సైంటిస్ట్ పాత్రను మీనాక్షి చౌదరి చేస్తోంది. తాజా విడుదలైన పోస్టర్ చూస్తుంటే... ఈ పాత్ర సినిమాలో చాలా కీలకమైందనేది అర్థమౌతోంది. దర్శకుడు సుకుమార్ సైతం నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాతో 'లాపతా లేడీస్' ఫేమ్ స్పర్శ్ శ్రీవాస్తవ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు. ప్రముఖ కన్నడ సంగీత దర్శకుడు అజనీశ్ బి. లోకనాథ్ దీనికి సంగీతం అందిస్తున్నాడు.




# రాజాసాబ్ సంక్రాంతికి రావడం పక్కా

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రాల్లో ది రాజాసాబ్ సంక్రాతికి పక్కా అని నిర్మాత తేల్చి చెప్పారు.. మారుతీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నాడు. ఈ చిత్రంలో మాళవిక మోహన్, నిధి అగర్వాల్, రిద్ది హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇక ఎప్పుడెప్పుడు ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుందా అని అభిమానులు వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. ఇక ప్రభాస్ సినిమా అంటే వాయిదా లేకుండా రిలీజ్ ఉండదు అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ది రాజాసాబ్ కూడా అదే తరహాలో వరుస వాయిదాలు పడుతూ వస్తుంది. డిసెంబర్ 5 న అనుకున్న సినిమా మరోసారి వాయిదా పడి సంక్రాంతి బరిలో దిగింది. జనవరి 9 న ది రాజాసాబ్ రిలీజ్ కు సిద్ధమవుతుంది. ఇక గతకొన్నిరోజులుగా సంక్రాంతి నుంచి కూడా రాజాసాబ్ తప్పుకుందని వార్తలు వస్తున్నాయి. తాజాగా రాజాసాబ్ వాయిదా రూమర్స్ ను నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఖండించాడు. కచ్చితంగా రాజుగారు సంక్రాంతికి వస్తున్నారని తెలిపారు
. ప్రమోషన్స్ కూడా మొదలుపెట్టనున్నట్లు.. డిసెంబర్ లో అమెరికాలో ప్రీ రిలీజ్ ఈవెంట్ చేయనున్నట్లు చెప్పుకొచ్చారు. ఇలాంటి పుకార్లను నమ్మకుండా ఉండాలని అభిమానులను కోరాడు. ప్రసుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. మరి ఈ సినిమాతో ప్రభాస్ ఎలాంటి విజయాన్ని అందుకుంటాడో చూడాలి.

# దుల్కర్ సల్మాన్.. కాంత మూవీ



మాలీవుడ్ స్టార్ దుల్కర్ సల్మాన్ నటిస్తోన్న సినిమా కాంత పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కు తున్న ఈ చిత్రాన్ని సెల్వమణి సెల్వరాజ్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ పాన్ ఇండియా సినిమా నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన పోస్టర్, టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ మూవీని నవంబర్ 14న విడుదల చేస్తున్నారు.ఇటీవలే రేజ్ ఆఫ్ కాంత ట్రాక్‌ను విడుదల చేయగా సినిమాపై హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ సాయంత్రం 4 గంటలకు తొలిమెరుపు ఉండబోతుందని నేడు కొత్త పోస్టర్ లాంచ్ చేశారు. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే, సముద్రఖని రోల్స్‌తో డిజైన్ చేసిన పోస్టర్ నెట్టింట వైరల్ అవుతుండగా.. ఇంతకీ ఆ తొలి మెరుపు ఏంటనేది క్లారిటీ రానుంది. ఇప్పటికే కాంత మూవీ నుంచి అమ్మాడివే సాంగ్‌ను విడుదల చేశారని తెలిసిందే. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే కాంబోలో వచ్చే ఈ మెలోడీ ట్రాక్ మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తోంది. భారతీయ సినిమాలో 1960ల నాటి గత యుగానికి నివాళిగా తెరకెక్కుతున్న కాంత సినిమాకు దుల్కర్ సల్మాన్‌తోపాటు టాలీవుడ్ యాక్టర్ రానా దగ్గుబాటి వన్ ఆఫ్ ది ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు.

# పిఠాపురంలో.. అలా మొదలయ్యింది




తొలి చిత్రం 'ప్రేయసి రావే'తోనే దర్శకునిగా తన సత్తా చాటుకున్నారు మహేష్ చంద్ర అయోధ్య రామయ్య, చెప్పాలని వుంది, జోరుగా హుషారుగా, ఒక్కడే, హనుమంతు, ఆలస్యం అమృతం, రెడ్ అలర్ట్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. తాజాగా ఆయన రూపొందించిన చిత్రం 'పిఠాపురంలో'. 'అలా మొదలైంది' అనేది ఉపశీర్షిక. రాజేంద్రప్రసాద్, పృధ్వీరాజ్, కేదార్ శంకర్, మణిచందన, జయవాహిని, అన్నపూర్ణమ్మ తదితరులు ముఖ్య తారాగణంగా ఈ చిత్రం రూపొందింది. మహేష్ చంద్ర ప్రొడక్షన్స్ బ్యానర్‌పై దుండిగల్ల బాలకృష్ణ, ఆకుల సురేష్ పటేల్, ఎఫ్ఎం మురళి నిర్మిస్తున్నారు. షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది. సందర్భంగా దర్శకుడు మహేష్‌చంద్ర మాట్లాడుతూ 'కుటుంబ భావోద్వేగాలు కలగలిసిన ప్రేమకథ ఇది. ఇందులో మూడు జంటల ప్రేమకథలు చూడొచ్చు. ముగ్గురు తండ్రుల పెంపకాల్లోని లోటుపాట్లనీ చూడొచ్చు. ప్రేక్షకులు ఏదో ఒకరకంగా ఈ కథతో కనెక్ట్ అవుతారు. ఈమధ్య కాలంలో 'పిఠాపురం' అనేది ఎంతలా మారుమోగిందో అందరికీ తెలిసిందే. ఆ పిఠాపురం నేపథ్యంలోనే సినిమా అంతా సాగుతుంది. పిఠాపురం పరిసర ప్రాంతాల్లో 28 రోజులు, హైదరాబాద్‌లో 15 రోజులు, గోవాలో 6 రోజులు చిత్రీకరణ జరిపాం. ఇందులో మొత్తం మూడు పాటలు ఉంటాయి. గోవాలో ఒక పాటను, హైదరాబాద్‌లో సెట్‌వేసి ఇంకో పాటను, సూరంపాలెంలోని ఆదిత్య కాలేజ్‌లో మరో పాటను చిత్రీకరించాం. దర్శకునిగా నాకు జీవితాన్ని ప్రసాదించిన రామానాయుడు గారి స్ఫూర్తితో కథను నమ్మి, ఎక్కడా వేస్టేజ్ లేకుండా ఈ సినిమా తీశాం. త్వరలోనే రిలీజ్ డేట్ ప్రకటిస్తాం' అని తెలిపారు.

# మెగా ఫీస్ట్ కి సిద్ధంగా ఉన్నారా..?



మెగాస్టార్ చిరంజీవి మన శంకర వరప్రసాద్ గారు నుంచి ఫస్ట్ సాంగ్ గా మీసాల పిల్ల రిలీజైంది. అనిల్ రావిపూడి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఎం.ఎస్.వి.జి సినిమాకు భీమ్స్ మ్యూజిక్ అందిస్తుండగా రిలీజైన ఫస్ట్ సాంగ్ సూపర్ హిట్ అయ్యింది. సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో ఎలా అయితే గోదారి గట్టుమీద సాంగ్ ఎలా సక్సెస్ అయ్యిందో మన శంకర వర ప్రసాద్ గారు కి ఈ సాంగ్ అంత బూస్టింగ్ ఇచ్చింది. ఇక నెక్స్ట్ సినిమా నుంచి సెకండ్ సాంగ్ రిలీజ్ చేయబోతున్నారని తెలుస్తుంది.ఈ సాంగ్ చిరంజీవి సోలో సాంగ్ గా వస్తుందని టాక్. ఆల్రెడీ షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సాంగ్ నెక్స్ట్ రిలీజ్ చేయబోతున్నారట. భీమ్స్ మ్యూజిక్ కి మెగాస్టార్ స్టెప్పులు అదిరిపోతాయని అంటున్నారు. చిరు సోలో సాంగ్ కు ఉన్న క్రేజ్ తెలిసిందే. అందుకే ఈ సాంగ్ ని భీమ్స్ చాలా స్పెషల్ గా ప్లాన్ చేశాడట. ఇక ఈ సాంగ్ తర్వాత చిరంజీవి వెంకటేష్ కాంబో సాంగ్ రిలీజ్ చేయబోతున్నారట.మన శంకర వర ప్రసాద్ గారు సినిమాలో విక్టరీ వెంకటేష్ కూడా ఒక స్పెషల్ క్యామియో ఇస్తున్నారని తెలిసిందే. ఈ సినిమాలో చిరు, వెంకటేష్ కాంబినేషన్ సీన్స్ సినీ లవర్స్ కి ఐ ఫీస్ట్ అందిస్తాయని అంటున్నారు. అంతేకాదు ఈ ఇద్దరి మధ్య ఒక సాంగ్ కూడా పెట్టే ఛాన్స్ ఉందని తెలుస్తుంది. చిరంజీవి వెంకటేష్ ఇద్దరు కలిసి చేసే సాంగ్ కచ్చితంగా సూపర్ హిట్ అవుతుందని ఫిక్స్ అయ్యారు.మన శంకర వరప్రసాద్ గారు సినిమాలో వెంకటేష్ నటించడం అటు విక్టరీ ఫ్యాన్స్ కి కూడా ఫుల్ జోష్ అందిస్తుంది. 2026 సంక్రాంతికి రిలీజ్ కాబోతున్న ఈ సినిమా కచ్చితంగా ఫ్యాన్స్ అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఉంటుందని అంటున్నారు. మెగాస్టార్ సరసన నయనతార హీరోయిన్ గా నటిస్తున్న మన శంకర వర ప్రసాద్ గారుతో మెగా హిట్ టార్గెట్ గా పెట్టుకున్నారు




# పెద్దిలో మోహిత్ చౌహాన్ పాట

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సాన దర్శకత్వం వహిస్తున్న 'పెద్ది' సినిమా ప్రమోషన్స్ షురూ అయ్యాయి. సినిమాకు సంబంధించి ఏదో ఒక అప్‌డేట్ ఇస్తూ సినిమాపై అంచనాలు పెంచుతున్నారు. తాజాగా కథానాయికగా నటిస్తున్న జాన్వీ కపూర్ క్యారెక్టర్ రివీల్ చేస్తూ పోస్టర్ రిలీజ్ చేశారు. అలాగే ఫస్ట్ సింగిల్ టైటిల్ కూడా తెలిపారు. ఈ పాట 'చికిరి' అనే లైన్‌తో ఉంటుందని తెలిసింది. ఈ విషయాన్ని స్వయంగా ఎ.ఆర్.రెహమాన్ వెల్లడించారు. దర్శకుడు, సింగర్ మోహిత్ చౌహాన్‌తో కలిసి కీ బోర్డ్ ముందుకు కూర్చున్న ఫొటోను రామ్‌చరణ్ షేర్ చేసి ఏం వండుతున్నారు గయ్స్' అని ట్వీట్ చేశారు. దానికి 'చికిరి చికిరి.. చరణ్‌గారు' అంటూ సంగీత దర్శకుడు ఏ.ఆర్.రెహమాన్ రిప్లై ఇచ్చారు. దర్శకుడు కూడా అదే సమాధానమిచ్చారు. ప్రస్తుతం ఎక్స్‌లో వీరి సంభాషణ నెట్టింట వైరల్ మారింది. పాట కోసం ఎంతగానో ఎదురుచూస్తున్నట్లు అభిమానులు పోస్ట్‌లు పెడుతున్నారు. అయితే ఈ పాట ప్రమోషనల్ వీడియోలో రెహమాన్ కూడా కనిపించబోతున్నారు. చికిరి పాటకి సింగర్ గా మోహిత్ చౌహాన్‌ను ఎంపిక చేశారాయన. హిందీలో ఆయన ఎన్నో హిట్ చిత్రాలకు పాటలు పాడారు. అక్కడ ఆయన ఎంతో పాపులర్. 'రాక్ స్టార్' సినిమాలో మొత్తం 15 పాట ఉంటే అందులో తొమ్మిది పాటలిన మోహిత్ ఛౌహాన్‌తోనే పాడించారు రెహమాన్. దాంతో ఆయన పేరు పాపురల్ అయింది. మోహిత్ తెలుగు సంగీత దర్శకులతో ఎక్కువ పని చేయలేదు కానీ తమిళ సినిమా పాటల్ని తెలుగులో పాడారు. ఆయన వాయిస్ కాస్త డిఫరెంట్‌గా ఉంటుంది.
దర్శకుడు నాగ్ అశ్విన్‌కు ఆయనపై ప్రత్యేక అభిమానంతో 'ఎవడే సుబ్రహ్మణ్యం' సినిమాలో 'ఇదేరా' అంటూ సాగే పాటను పాడించారు. తర్వాత డైరెక్ట్ తెలుగు సినిమా పాడిన సందర్భం లేదు. ఇప్పుడు 'పెద్ది' సినిమాతో తెలుగులో మళ్లీ పాడుతున్నారు. అయితే పెక్యులర్ వాయిస్ చికిరి పాటకు కొత్తదనం తీసుకొస్తుందని టీమ్ బలంగా నమ్ముతోంది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,